RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# ఉదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి: 12 || సంచిక: 179 || ఆదిలాబాద్ || శుక్రవారం, డిసెంబర్ 06, 2024 || VOODAYAM Telugu Daily || వెల: రూ. 3.00 || పేజీలు: 12

## హెల్త్ సబ్ సెంటర్ ను ప్రారంభించిన కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల

కరీంనగర్, డిసెంబర్ 5(ఎ.ఎం.ఎస్): కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ గురువారం ఉదయం తన నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి మండల కేంద్రంలో అమృత్ పథకంలో భాగంగా నూతనంగా నిర్మించే వాటర్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్తపల్లి లోనే నూతనంగా నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కరీంనగర్ లో ప్రతిరోజూ తాగు నీరు సరఫరా చేశామన్నారు.

## పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయం

కోదాడ, డిసెంబర్ 5(ఎ.ఎం.ఎస్): పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావడం అభినందనీయమని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. గురువారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో 1982 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఎండి. యాకూబ్ అలీ వారి మిత్రులు డాక్టర్ బి. హరికృష్ణా రెడ్డి ఆర్థిక సహకారంతో 20 వేల రూపాయల తో ఇనుప బీరువా, కంప్యూటర్ ప్రింటర్ పరికరాలను విరాళంగా అందజేసిన సందర్భంగా మాట్లాడారు.

### తెలంగాణ రాష్ట్రంలో భారీ సినిమాల

# బెన్ ఫిట్ షోలను రద్దు చేయాలి

- బెనిఫిట్ షో ల పేరుతో సెలబ్రిటీలు అభిమానులలోకి వస్తున్నప్పుడు పోలీసులు అనుమతులు ఇవ్వకూడదు.
- అల్లు అర్జున్ రావడంతోనే తీవ్ర తొక్కిసలాట..
- చనిపోయిన మహిళ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి.
- గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలి.
- సంధ్య థియేటర్ యాజమాన్యాన్ని తక్షణమే అరెస్టు చేయాలని SFI DYFI ఆధ్వర్యంలో ఆందోళన, తీవ్ర ఉద్రిక్తత, అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలింపు.






హైదరాబాద్: పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం బెనిఫిట్ షోలను అనుమతించడం , ఈ బెనిఫిట్ షో కు సినిమా నటుడు అల్లు అర్జున్ రావడం అతని కోసం ప్రజలందరు ఒకే సారి గుమిగూడటంతో పోలీస్ లాఠీ చార్జ్ చేయడం వల్లన తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందింది, శ్రీతేజ్ ఆరోగ్యం విషమంగా ఉందని, శాన్వి అనే పిల్లలు హాస్పటల్ లో చికిత్స పొందుతున్నారని, ఈ కుటుంబానికి ప్రభుత్వం, సినిమా నిర్మాతలు ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేసియా చెల్లించాలని, సంధ్య థియేటర్ ఎదుట SFI DYFI రాష్ట్ర కమిటీ ల ఆద్వర్యంలో ధర్నా నిర్వహించటం జరిగింది.

ఈ సందర్భంగా SFI రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆర్. ఎల్. మూర్తి, టి. నాగరాజు, DYFI రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం భారీ సినిమాలకు బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వడం, ధరలు పెంచుకోవడానికి అనుమతులు ఇవ్వడం వలన వినోదానికి బదులు విషాదాలు నిండుతున్నాయని తెలంగాణలో ఎలాంటి సినిమాలకు బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వకుండా చట్టం తేవాలని డిమాండ్ చేశారు. నటుడు అల్లు అర్జున్ బెనిఫిట్ షోలకు అభిమానులు భారీగా వస్తారని అంచనాలు ఉన్న వచ్చి ఒకరి ప్రాణాల పోవడానికి కారణమయ్యాడు. అతనిపై కూడా కేసు నమోదు చేయాలి. పోలీసులు చిన్నచిన్న సంఘటనలకే లా అండ్ ఆర్డర్ అంటారని భారీ క్రేజ్ ఉన్న సినిమాలు వారి అభిమాననటులు పర్యటనలకు పోలీసులు అనుమతి ఇవ్వకుండా ఉండాలి. కానీ అల్లు అర్జున్ వచ్చి భారీగా ప్రజలు గుమిగూడేలా చేసి, పౌరుల ప్రాణాలు పోయేలా చేసిన చర్యలను సుమోటాగా తీసుకొని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తొక్కిసలాటలో చనిపోయిన రేవతి అనే మహిళ కుటుంబాన్ని ప్రభుత్వం, సినిమా నిర్మాతలు ఆదుకోవాలని,

వారి పిల్లలు కూడా చావు బ్రతుకుల పోరాటాన్ని కొనసాగిస్తున్నారని, వారి కోసం మెరుగైన వైద్యాన్ని అందించాలని, చనిపోయిన మహిళా కోసం ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా అందించాలని అన్నారు. బెనిఫిట్ షోలు తీస్తున్న సందర్భంలో తీసుకోవాల్సిన కనీస జాగ్రత్తలు కూడా తీసుకోకుండా ప్రాణాలు పోవడానికి కారణమైన సంధ్య థియేటర్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంధ్య థియేటర్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకత్వాన్ని పోలీసులు అన్యాయంగా అరెస్టు చేయడంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు, నాయకుల మధ్య తీవ్ర తోపులాట జరిగింది. నాయకులను అరెస్టు చేసి కాంచన్ బాగ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ , రాష్ట్ర సహాయ కార్యదర్శి అశోక్ రెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జావేద్, డివైఎఫ్ఐ హైదరాబాద్ అధ్యక్షులు హస్మీబాబు, రాజు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు లెనిన్ గువేరా, రమేష్, రమ్య , ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు విగ్నేష్, నాగేందర్, సహన, రజనీకాంత్, ప్రశాంత్ , మనోజ్, లక్ష్మణ్ , రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు....

- ◆ నియోజకవర్గానికి 3,500 ఇళ్లు నిర్మిస్తాం...
- ◆ ఐటీడీఏ పరిధిలో గిరిజనులకు ప్రత్యేక కోటా...
- ◆ గతంలోని ఇందిరమ్మ ఇళ్ల రుణాలు మాఫీ...
- ◆ కేసీఆర్ పెద్దరికాన్ని నిలుపుకోవాలి.. ప్రతిపక్ష నేతగా సలహాలు ఇవ్వాలి..
- ◆ చిన్న పిల్లల్లా వ్యవహరిస్తున్న కేటీఆర్, హరీశ్ రావు తీరు మార్చుకోవాలి..
- ◆ ఇందిరమ్మ ఇళ్ల యాప్ ఆవిష్కరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ◆ ప్రతి మండలంలో మోడల్ హౌస్ నిర్మాణం
- ◆ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్ సహా ప్రతిపక్ష నేతలకు ఆహ్వానం



హైదరాబాద్: ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రంలో తొలి ఏడాదిలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రతి ఇంటికి రూ. 5 లక్షలు ఇస్తున్నామని.. దేశంలో ఇంత మొత్తం కేటాయిస్తున్న రాష్ట్రం తెలంగాణేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు ఆత్మ గౌరవాన్ని ఇందిరా గాంధీ కల్పించారని కొనియాడారు. ఆత్మగౌరవంతో బతకాలనుకుంటే సొంత ఇల్లు ఉండాలని, ఆ కల నెరవేరాలనే ఇందిరా గాంధీ ఇళ్లు నిర్మించి ఇచ్చారని సీఎం తెలిపారు. దేశంలో గుడి లేని ఊరు ఉండొచ్చేమో కానీ ఇందిరమ్మ కాలనీ లేని ఊరు ఈ దేశంలోనే లేదని చెప్పగలనని సీఎం అన్నారు. కూడు.. గూడు.. గుడ్డ... నినాదాన్ని ఇందిరా గాంధీ ఆచరణలోకి తీసుకువచ్చారన్నారు. సీలింగ్ యాక్ట్ ద్వారా గిరిజనులు, దళితులకు మిగులు భూముల పంపిణీ చేపట్టారని, ఇళ్ల నిర్మాణం చేపట్టారని సీఎం తెలిపారు. ఇందిరమ్మ హయాంలో ఇంటి నిర్మాణానికి రూ. 10 వేలు కేటాయిస్తే.. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అది రూ. 1.25 లక్షలకు చేరిందని... పెరిగిన ధరల ప్రకారం ఇప్పుడు తమ ప్రభుత్వం రూ. 5 లక్షలు ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా.. గ్రీన్‌ఛానల్ ద్వారా లబ్ధిదారులకు రూ. 5 లక్షలు అందజేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తొలి ఏడాది సొంత స్థలం ఉన్నవారికి ఇళ్లు మంజూరు చేస్తామని, దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య సిబ్బంది, దళితులు, గిరిజనులు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లకు ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యం ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో గిరిజనులకు ఇళ్లు కేటాయించారని, ఆ తర్వాత వారికి ఇళ్ల కేటాయింపు సక్రమంగా జరగలేదని సీఎం అన్నారు. తమ ప్రభుత్వం ఐటీడీఏల పరిధిలోని నియోజకవర్గాలు, ప్రాంతాల్లోని గిరిజనుల కోసం ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ప్రత్యేక కోటా ఇస్తుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. నల్లమల్లలోని చెంచులు... ఆదిలాబాద్‌లోని గోండులు... భద్రాచలంలోని కోయలు.. ఎవరైతే తెలంగాణ మట్టి మనుషులో.. తెలంగాణ మూల పురుషులో వారికి ఇందిరమ్మ ఇళ్లను ప్రత్యేకంగా కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంద్రవెల్లికి వెళ్లి తాను స్వయంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పట్టాలు అందజేసిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఈ నమూనానే పాటించాలని తాము సూచించడం లేదని, అదే సమయంలో తమకున్న స్థలంలో ప్రతి అంగుళాన్ని లబ్ధిదారులు వినియోగించుకునేలా ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌస్‌లు నిర్మిస్తామని.. లబ్ధిదారులు తమ అవగాహన కోసం వాటిని చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. లబ్ధిదారులు తమ స్థోమతకు తగ్గట్లు అదనపు గదులు నిర్మించుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని సీఎం చెప్పారు...

కాంగ్రెస్ ప్రభుత్వానివి 25 లక్షల ఇళ్లు.. బీఆర్ఎస్‌కు 65 వేల ఇళ్లు...

2004 నుంచి 2014 వరకు పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 25.04 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను పిట్ట గూళ్లని.. కొడుకు, కోడలు, అల్లుడు, బిడ్డ వస్తే ఎక్కడ ఉంటారని ఎన్నికల ప్రచార సభల్లో విమర్శలు గుప్పించిన కేసీఆర్ తన పదేళ్ల పాలనా కాలంలో కేవలం లక్ష డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ప్రారంభించి 65 వేల ఇళ్లు మాత్రమే పూర్తి చేశారని సీఎం విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన 35 వేల ఇళ్ల పూర్తికి తాము రూ. 195 కోట్లు కేటాయించామని సీఎం తెలిపారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయలేదని... కానీ ఆరు నెలల్లో ఆయన కోసం కోట లాంటి ప్రగతి భవన్‌ను, వాస్తు కోసం సచివాలయాన్నినిర్మించుకున్నారని, గజ్వేల్, జన్వాడల్లో ఫాంహౌస్‌లు నిర్మించుకున్నారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ భవనాల కోసం ఎకరాల కొద్ది భూమి కేటాయించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ తన పదవీ కాలంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయలేదని, ఆయన చెప్పినట్లు కోడి, మేక ఎక్కడ ఉండాలో చూపలేదని.. కానీ కాలనీకో బెల్టు షాపు పెట్టారని సీఎం విమర్శించారు. లక్ష్యం ఎంత గొప్పదైనా అమల్లో లోపాలు ఉంటే ప్రభుత్వ విశ్వసనీయత దెబ్బతింటుందని, పేదవాళ్లకు అన్యాయం జరుగుతుందనే ఆలోచనతోనే ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలనకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను సైతం వినియోగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పునాది స్థాయి నుంచి స్లాబు స్థాయి వరకు ప్రతి దశలోనూ సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించి అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూస్తామని సీఎం హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం రద్దు చేసిన గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించడమే కాకుండా శాఖకు పూర్తి స్థాయి సిబ్బందిని ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం గతంలో తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు.

కేసీఆర్ ఆలోచనా విధానంలో మార్పు రావాలి....

కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో రాష్ట్ర ఖజానాను కేసీఆర్‌కు అప్పగిస్తే.. పదేళ్ల పాలనా కాలం తర్వాత ఆయన రూ. 7 లక్షల కోట్ల అప్పుతో తమకు అప్పగించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ పాలనా కాలంలో చేసిన అప్పులు.. తప్పులు సరి చేయడానికి తమకు సమయం పడుతోందని ముఖ్యమంత్రి అన్నారు. ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా పని చేసిన కేసీఆర్ తన అనుభవాన్ని ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత రాజశేఖర్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి నివేదికల రూపంలో అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చేవారని.. నాడు ఆ మంచి సంప్రదాయం ఉందని.. దానిని కొనసాగించాలని సీఎం సూచించారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న హరీశ్ రావు ఆయను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారని... కాంగ్రెస్‌లో చేరేందుకే హరీశ్‌రావు కలిశారనే విమర్శలు నాడు వచ్చాయని సీఎం అన్నారు. సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం రాజశేఖర్ రెడ్డిని కలిశానని హరీశ్ చెప్పారని.. ఇప్పుడు అలానే కలిసి సమస్యలు విన్నవించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున జరుగుతున్నప్పుడే రాజశేఖర్‌రెడ్డిని హరీశ్‌రావు కలిశారని.. మరి ఇప్పుడేమైందని సీఎం ప్రశ్నించారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మంత్రులను కలిసి కొడంగల్ నియోజకవర్గానికి రూ. వందల కోట్లు తీసుకెళ్లానని సీఎం తెలిపారు. పాలక, ప్రతిపక్షాలు కలవకుండా చేసింది కేసీఆరేనని, శత్రు దేశ సైనికుల్లా రెండు పక్షాలను కేసీఆర్ మార్చివేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేసీఆర్‌లో మానసిక పరివర్తన రావాలని సీఎం అన్నారు. తమిళనాడులో రాజకీయ వైరుధ్యాలు ఎంతగా ఉన్నా ఆ రాష్ట్ర అంశాల విషయంలో పార్టీలకు అతీతంగా వారంతా ఏకమవుతారని.. ఇక్కడ అలానే కావాలని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కేంద్రం నుంచి సాధించాల్సిన అంశాలపై రాష్ట్రంలో 17 మంది లోక్‌సభ, ఏడుగురు రాజ్యసభ సభ్యులకు సూచనలు ఇచ్చేందుకు కలిసి రావాలని కేసీఆర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

ఆటబొమ్మలు విరగ్గొట్టే పిల్లల్లా...

కేసీఆర్ పదేళ్ల పాలన కాలంలో చేసిన అప్పులకు రూ. 6,500 కోట్లు నెలకు వడ్డీ కడుతున్నామని.. రాష్ట్రంలో ఉద్యోగుల జీతభత్యాలకు ఎంత ఖర్చవుతుందో కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ అంత అవుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తాము పాలన పగ్గాలు చేపట్టిన తర్వాత ఆరు నెలలు లోక్‌సభ ఎన్నికల కోడ్‌తోనే సరిపోయిందని.. కేవలం అయిదు నెలల కాలమే తాము పాలనపై పూర్తి స్థాయిలో దృష్టిపెట్టగలిగామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ అయిదు నెలల కాలంలోనే రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చామని సీఎం తెలిపారు. తాము అభివృద్ధి.. సంక్షేమం రెండింటిన సమతూకం చేసుకుంటూ ముందుకు పోతుంటే చిన్న పిల్లల్లా కేటీఆర్, హరీశ్ రావు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ వాళ్లు చేయలేనిది తాము ఏడాది కాలంలోనే చేస్తుంటే.. హోం వర్క్ చేయని పిల్లలు హోం వర్క్ చేసిన పిల్లాడి నోట్సు చింపివేసినట్లు.. పక్కన వాడి చేతిలో ఆట బొమ్మలు విరగొట్టే చిన్న పిల్లల్లా ఆ ఇద్దరు (హరీశ్‌రావు, కేటీఆర్‌ను ఉద్దేశించి) ప్రవర్తిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. మనం చేయలేని పని వాళ్లు చేస్తున్నందున.. చూస్తూ ఉండాలని వారిద్దరికి హితవు చెప్పాలని కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకునేందుకు మారీచ సుబాహుల్లా, రాహు కేతువుల్లా వారు అడ్డుపడుతున్నారని సీఎం మండిపడ్డారు. తమకు భేషజాలు లేవని వయసులో, అనుభవంలో కేసీఆర్ పెద్ద వారని, ఆయన పెద్దరికాన్ని నిలుపుకోవాలని, తప్పులు చేస్తున్న తమ పిల్లలకు బుద్ది చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శాసన సభలో పాలక పక్షానికి ఎంత ప్రాధాన్యత ఉందో ప్రతిపక్షానికి అంతే ప్రాధాన్యత ఉందని సీఎం అన్నారు.. కేసీఆర్ సభకు వచ్చి తాము పాటించే విధానల్లో ఏవైనా లోపాలుంటే తెలియజేయాలని సీఎం సూచించారు.

కేసీఆర్.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆహ్వానం...

సచివాలయంలో డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా 7, 8, 9 తేదీల్లో సచివాలయ ప్రాంగణం.. నెక్లెస్ రోడ్డు, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో తెలంగాణ సంబరాలు అద్భుతంగా నిర్వహించనున్నట్లు సీఎం చెప్పారు. తెలంగాణ సంస్కృతికి పట్టం కట్టే కార్యక్రమాలు, పిండి వంటలు, మహిళా సంఘాల స్టాళ్లతో ఒక పండగ వాతావారణం నెలకొంటుందని సీఎం చెప్పారు. బోనాలు, వినాయక నిమజ్జనం చేసుకునేప్పుడు ఎలాంటి వాతావరణం ఉంటుందో అలాంటి వాతావరణం ఉంటుందన్నారు. ప్రజలంతా వాటిలో పాల్గొనాలని సీఎం పిలుపునిచ్చారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు ప్రతిపక్ష నేత కేసీఆర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌తో పాటు ఎంఐఎం, సీపీఐ, ఇతర ప్రతిపక్ష నేతలను ఆహ్వానిస్తున్నట్లు సీఎం తెలిపారు. కేసీఆర్ తో పాటు కేంద్ర మంత్రులను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా కలిసి ఆహ్వానిస్తారని సీఎం తెలిపారు. ఈ ఉత్సవానికి ప్రతిపక్ష నేత వచ్చి పెద్దరికం నిలుపుకోవాలని సీఎం సూచించారు.

చట్టం తన పని తాను చేసుకుపోతుంది...

ప్రతి దానికి అడ్డు తగలకూడదనే ఇంగితం హరీశ్ రావు, కేటీఆర్ కు లేకపోవచ్చని.. వారిది చిన్న పిల్లల మనస్థత్వమని సీఎం అన్నారు. పెద్ద వారైన కేసీఆర్ వారికి సర్ది చెప్పాలన్నారు. ఇష్టారీతిగా వ్యవహరించడం ఎవరికీ మంచిది కాదని.. అలా చేసే వారి విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీఎం హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, షబ్బీర్ అలీ , ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ చిన్నా రెడ్డి, సీఎస్ శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటులో 'మోడీ-అదానీ ఏక్ హై' జాకెట్లతో ప్రతిపక్షాల నిరసన

### – నిరసనలో పాల్గొన్న రాహుల్ , ప్రియాంక గాంధీ



న్యూఢిల్లీ డిసెంబర్ 5 : పార్లమెంటు వద్ద గురువారం అదానీ 'ఇండిక్ట్ మెంట్' వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీలు విన్నూత్న నిరసన ప్రదర్శించారు. 'మోడీ-అదానీ ఏక్ హై' అని రాసి ఉన్న జాకెట్లు ధరించి మరీ నిరసన ప్రదర్శించారు. గౌతమ్ అదానీ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) విచారణ చేపట్టాలని ప్రతిపక్షాలు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు. గౌతమ్ అదానీతో పాటు, అతడి మేనల్లుడిని కూడా అమెరికా ప్రాసిక్యూటర్లు మోసగించిన అభియోగాలపై అపరాధులని తేల్చారు. ప్రతిపక్షాలు చేపట్టిన నిరసనలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కూడా బ్లాక్ హాఫ్ జాకెట్లను ధరించి మరీ నిరసన ప్రదర్శించారు. వారంతా గురువారం పార్లమెంటు కాంప్లెక్స్ లో ఈ నిరసన చేపట్టారు. లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీ మాట్లాడుతూ " మోడీ, అదానీపై దర్యాప్తు జరపనివ్వడు, ఒకవేళ దర్యాప్తు జరగనిస్తే ఆయన మీద కూడా దర్యాప్తు జరగొచ్చు మోదీ, అదానీ ఒక్కటే(మోడీ, అదానీ ఏక్ హై) " అని వివరించారు.

## హరీశ్‌రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట

### ఆయన్ను అరెస్టు చేయవద్దని పంజాగుట్ట పోలీసులకు ఆదేశాలు




హైదరాబాద్ డిసెంబర్ 5 : మాజీ మంత్రి, బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఆయన్ను అరెస్టు చేయవద్దని పంజాగుట్ట పోలీసులకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. తన ఫోన్ ట్యాప్ చేయించి.. తనతపోటు తన కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపణలు చేస్తూ సిద్ధిపేట కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్.. హరీశ్ పై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో హరీశ్ రావుపై పోలీసులు ఫోన్ ట్యాపింగ్ కేసు కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీనిపై స్పందించిన హరీశ్ రావు.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకు తనపై అక్రమలు పెడుతున్నారని.. ఈ క్రమంలో పంజాగుట్టలో నమోదు కేసును కొట్టివేయాలని..తనన అరెస్టు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని నిన్న(బుధవారం) హైకోర్టులో పిటిషన్ వేశారు. గురువారం ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఈ క్లేసులో హరీశ్ రావును అరెస్టు చేయొద్దని ఆదేశించింది. హరీశ్‌రావుపై ఫిర్యాదు చేసిన చక్రధర్‌గౌడ్‌కు నోటీసులు జారీ చేసింది.

అయితే, పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టవచ్చన్న ఉన్నత న్యాయస్థానం.. దర్యాప్తునకు హరీశ్‌రావు సహకరించాలన్న పేర్కొంది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# తాల్లపల్లివెంకటసమ్మయ్య గౌడ్ కుగౌరవడాక్టరేట్

- హైదరాబాద్‌సిటీకల్చర్ సెంటర్ ఆడిటోరియంవేదికపై ఈనెల28న అందుకోనున్నపురస్కారం.
- ఎంపికచేసినఏసియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ.
- గుర్తించినస్ఫూర్తిఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్.
- మారుమూలప్రాంత జర్నలిస్టుకుదక్కిన అరుదైనగౌరవం
- రమేష్ కుకృతజ్ఞతలుతెలిపిన వెంకటసమ్మయ్యగౌడ్.



హైదరాబాద్, డిసెంబర్05వుదయం (ప్రతినిధి): సీనియర్ జర్నలిస్ట్ ,రచయిత సామాజికచైతన్యంకోసం విశేషంగా దశాబ్దాలుగాకృషిచేస్తున్న తాళ్లవల్లివెంకట సమ్మయ్యగౌడ్ కు గౌరవడాక్టరేట్ పురస్కారంధక్కి%శీ%ది. ఈనెల28న ఆయనఈఅవార్డును హైదరాబాదులో అందుకోనున్నారు. ఢిల్లీకిచెందినఏసియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీవారు ఆయననీ అరుదైనఅవార్డుకుఎంపిక చేశారు.జయశంకర్ భూపాలపల్లిజిల్లా మండలకేంద్రమైనగణపురంకు చెందినఆయనప్రస్తుతం న్యూస్ 10చీఫ్ బ్యూరో హెూదాలోపనిచేస్తున్నారు. అలాంటిసీనియర్ జర్నలిస్టును ఆయూనివర్సిటీ కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ ఆకులరమేష్ గుర్తించిఅనేకఅధ్యయనాల అనంతరం ఆయనపొందబోయే అపూర్వఈగౌరవఅవార్డుకు ఎంపికచేశారు. అంతకుముందు2022లో సమ్మయ్యగౌడ్ ఇదేస్ఫూర్తిసర్వీసేస్ సొసైటీ ద్వారాభారతీయసేవరత్న పురస్కారాన్నికూడా అందుకున్నారు. గతమూడు దశాబ్దాలుగాఅనేకపత్రికలలో వివిధహెూదాలలోపనిచేస్తున్న ఆయనసీనియర్ జర్నలిస్ట్ గా అందరికీసుపరిచితుడు. సమాజంలోఅనేకఅంశాలపట్ల జనాలలోఅవగాహన కల్పిస్తూ,అదేవిధంగా ప్రజాసమస్యలనువెలికితీస్తు చైతన్యస్ఫూర్తితోప్రభుత్వం ద్వారావాటి పరిష్కారానికివిశేషంగా కృషిచేస్తున్న%శీ%దుకు ఆయననీఅవార్డువరించింది.

**ఈనెల28నప్రధానం**

హైదరాబాద్ సిటీకల్చరల్ సెంటర్ ఆడిటోరియంవేదికపైఈనెల 28నజరిగేప్రత్యేక కార్యక్రమంలోవెంకట సమ్మయ్యగౌడ్ కుఈమర్యాద దక్కనున్నది.అందుకుఆ యూనివర్సిటీ కోఆర్డినేటర్ కల్చరల్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీఫౌండర్ లయన్ డాక్టర్ ఆకులరమేష్ చేతుల మీదుగాఆయనకుగౌరవ డాక్టరేట్ నుఅందచేయను న్నారు.మారుమూల ప్రాంతంలోఉన్నతననుగుర్తించి ఊహించనిఈపురస్కారం అందజేయడానికికృషిచేసి ప్రోత్సహించినడాక్టర్ ఆకుల రమేష్ కుఅవార్డు గ్రహీతవెంకటసమ్మయ్యగౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజనాయకుడు హరీష్ రావు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించిన ,బి ,ఆర్ ఎస్, మండల కమిటీ

## ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా ఇదేనా ప్రజా పాలన

దమ్మపేట డిసెంబర్05(వుదయం ప్రతినిధి): ప్రజాసమస్యలపై నిత్యం పోరాటం చేస్తున్న. హుజరాబాద్ శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి ని గురువారం రోజు వారి ఇంటి వద్ద అరెస్ట్ చేస్తారని విషయం తెలిసి వారి ఇంటికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావు ను అరెస్ట్ చేయడాన్ని దమ్మపేట బి ఆర్ ఎస్ మండల కమిటీ తీవ్రంగా ఖండించింది,అరెస్టుపై స్పందిస్తే పోలీసులు అరెస్టులు కొనసాగించటం బాధాకరం. 6 గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నిస్తే అధికారం అడ్డం పెట్టుకొని అరెస్టులు చేస్తారా ఇదేనా ఇందిరమ్మ రాజ్యం. ప్రజా పాలన పేరుతో ప్రజలకు తీరని అన్యాయమే చేస్తున్నారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక పార్టీని గడిచిన కాలంలో ఎప్పుడు చూడలేదని ప్రజలు భావిస్తున్నారు,బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులను,ఎమ్మెల్యేలు ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు,పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు,పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు,గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు,ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు,ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు,ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకోని వాటిని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు,ప్రజలపై కేసులు,ప్రజాప్రతినిధులపై నిరంతరం కేసులు పెడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డితో పాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,నాయకుల అరెస్ట్ లు అప్రజాస్వామికం,తక్షణం విడుదల చెయ్యాలని మండల కమిటీ డిమాండ్ చేస్తూ ఒక ప్రకటన విడుదల చేసారు.

# నూకపల్లి డబల్ బెడ్ రూమ్ లలో జరుగుతున్న మౌళిఖ సదుపాయముల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్:





జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 05 ( వుదయం ):జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని నూకపల్లి డబుల్ బెడ్రూంలో నిర్మించిన (4560) గృహములలో 32 కోట్లతో జరుగుచున్న మౌలిక వసతుల పనులు మురికి కాలువలు, సెప్టిక్ ట్యాంకులు, సీవరేజ్ లైన్లు నీటి సరఫరా, విద్యుత్శక్తి పనులు పరిశీలించారు. పంచాయత్ రాజ్ డిపార్ట్మెంట్ ద్వారా జరుగుచున్న మురికి కాలువలు, సెప్టిక్ ట్యాంకులు, సీవరేజ్ లైన్ల నిర్మాణము వేగవంతం చేసి జనవరి మొదటి వారం వరకు పూర్తి చేయవలెనని నిర్దేశించినారు నీటి సరఫరా ప్రతి బ్లాకు నీటి వసతి ఏర్పాట్లు ఎలాంటి లీకేజీలు లేకుండా అన్ని మరమ్మత్తులు డిసెంబర్ 15 వరకు పూర్తిచేయవలెనని నిర్దేశించినారు. ప్యానెల్ బోర్డులు అన్ని విధములుగా పూర్తి (520) గృహములు డిసెంబర్ 15 వరకు పూర్తిచేయవలెనని ఆదేశించినారు. సెప్టిక్ ట్యాంకులు నిర్మాణంలో సీపేజ్ వాటర్ తీసివేస్తూ బ్యాలెన్స్ వాటర్ ట్యాంకులు పూర్తి చేయవలెనని ఈ ఈ పి అర్ ని ఆదేశించినారు కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్, ఈ ఈ లు రెహమాన్, శేఖర్ రెడ్డి, రాజేశ్వర్, మిళింద్, జలంధర్, తహశీల్దార్ రామ్మోహన్ రావు పాల్గొన్నారు

# అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో



లక్షెట్టిపేట, డిసెంబర్ 05:( వుదయం ప్రతినిధి ):- మోదీ మోసం దేశం ఆగం అంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా నాయకులు బీజేపీ ప్రభుత్వం గత రెండు పర్యాయలు అధికారంలో ఉండి కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు. దేశం బీజేపీ పాలనలో ఆగం అవుతుందని ఆరోపించారు. పేదరికం, నిరుద్యోగం దేశానికి శాపాలుగా మారుతున్నాయన్నారు. కార్పొరేట్లకు దేశాన్ని మోదీ పనుల రూపంలో అప్పజెప్పుతున్నారని, సామాన్య జనాలపై పన్నులు విధిస్తూ బీజేపీ ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా మారిందని దుయ్యబట్టారు.అనంతరం బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, పట్టణ, మండల అధ్యక్షులు ఆరీఫ్, పింగళి రమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామగిరి బానేష్, ప్రధాన కార్యదర్శి గుత్తికొండ శ్రీధర్,నాయకులు బియ్యాల తిరుపతి,గడ్డం త్రిమూర్తి, రాందేని వెంకటేష్, గోప రమేష్, అంకతి శ్రీనివాస్, వెంకటస్వామి గౌడ్,దేవేందర్, అన్నం చిన్నన్న, సయ్యద్ సాహిద్ అలీ,నవాబ్ ఖాన్ కిషన్,రంజిత్ సింగ్, అబ్బు భాయ్ ,తదితరులు పాల్గొన్నారు.

# పాడి పాశువులలో ఉత్పాదకత పెంచాలి

## శ్రీ దేవ సహాయం ,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)

కల్వకుర్తి డిసెంబర్ 4 (వుద యం ప్రతినిధి ) పాడి పశువులలో ఉత్పాదక త పెంచాలని అదనపు కలెక్టర్ శ్రీ దేవ సహాయం పేర్కొన్నారు చేయాలని పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయం పశు వైద్య కళాశాల రాజేంద్రనగర్, పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ,విజయ డెయిరీ ఇప్పపాడ్,జాకినలపల్లి,గుండగుంటపల్లి,బొమ్మరసిపల్లి గ్రామాలలో పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల కు విచ్చేసి రైతులను ఉద్దేశించి శ్రీ దేవ సహాయం ,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)మాట్లాడుతూ ఈ శిబిరాల్లో ఎదకు రాని పశువులకు, చూడి నిలవని పశువులకు,గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు,దీర్ఘకాల వ్యాధులు ఉన్న పశువులకు, శస్త్ర చికిత్సలు అవసరమైన పశువులకు నిపుణులైన వైద్యులు చేస్తారని తెలిపారు నాగర్ కర్నూలు పాడి పశువుల పెంపకం ,గొర్రెల పెంపకంలో అగ్ర స్థానం లో ఉందని తెలిపారు. ,రైతులకు సరైన మెలకువలు , యాజమాన్య పద్ధతులు లలో శిక్షణ ఇచ్చినట్లయితే పశువుల ఉత్పాదకత పెంచవచ్చన్నారు. ప్రభుత్వ పథకాలయిన %వీ+చీ=జు+టా% ద్వారా పశుగ్రసాలు సాగు, పశువుల షెడ్లు ,గొర్రెల షెడ్లు నిర్మించుకునే అవకాశం ఉంటుంది అవసరమైన వాళ్ళు %వీూణూ% ను సంప్రదించవచ్చు.పశువులకు,గొర్రెలకు అవసరమైన అన్ని టీకాలు పశువైద్య శాలలలో అందుబాటులో ఉన్నాయన్నారు వీటిద్వారా పశువుల ఆరోగ్యాన్ని కపడుకోవచ్చన్నారు. ఈ జిల్లాలో జరుగున్న పశువైద్య శిబిరాలకు సంబంధించి రాబోయే రోజులలో తీసుకోవలసిన చర్యలపై ఒక నివేదిక ఇవ్వవలసినదిగా యూనివర్సిటీ అధికారులను ఆదేశించారు.జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక అధికారి డా జీవీ రమేష్ మాట్లాడుతూ పశువైద్య శిబిరాల కు రైతుల నుండి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు.ప్రతిరోజూ గ్రామాలలో చికిత్సలతో వ్యాధి నిర్ధారణ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో %చీూ% ఇంచార్జీ డా వెంకట రమణ, డా %ఖజూ% రెడ్డి, విజయడైరీ డిడి ధనరాజ్, డా పద్మజ,డా సురేఖ, డా లక్ష్మి, డా రాజేష్,నాగరాజ్,శివ,సంతోష్, , ప్రవీణ్, పల్లివి,సుష్మా, ఆశోక్ పశు వైద్య కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు, విజయ డెయిరీ సిబ్బంది,అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ శిబిరాల్లో 366 పశువులకు గర్భకోస వ్యాధులకు చికిత్స, 96 పశువుల కు ఇతర అనారోగ్యాలకు చికిత్సలు,రక్త పరీక్షలు, పేడ పరీక్షలు నిర్వహించారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్ అధ్వర్యంలో.. కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- భక్తజన సంద్రంతో, అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిన జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్
- భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు
- భక్త సంద్రంలో ముంచిన భజన గీతాలహరి





సంగారెడ్డి/ పటాన్చెరు టౌన్ డిసెంబర్05(వుదయం ప్రతినిధి): స్వామియే శరణమయ్యప్ప.. హరి హరి వాసనే. శరణమయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ మార్మోగింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు.అభ్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా.. దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు. శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పడిపూజ కార్యక్రమాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగాయి. ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీఅయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం, నిర్వహించారు. పదునెట్టంబడిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వాముల పెటతుల్లి భక్తులను ఆకట్టుకుంది. అనంతరం పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు.సుమారు 10 వేల మంది భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సీఎం సభ మంథని ఎమ్మెల్యే బలనిరూపనకా లేక రేవంత్ రెడ్డి కుర్చీకి ఎసరు పెట్టేందుకా.?

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి (మంథని)డిసెంబర్ 05(వుదయం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యువ వికాస్ పేరుతో నిర్వహించిన సభ మంథని ఎమ్మెల్యే బలనిరూపనకా లేక రేవంత్ రెడ్డి కుర్చీకి ఎసరు పెట్టేందుకో అర్థం కావడం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దపల్లిలో నిర్వహించిన సీఎం సభకు మంథని ఎమ్మెల్యే వంద కోట్లు వెచ్చించారని ఆయన ఆరోపించారు. కేవలం చిన్ని చిన్న అభివృద్ధి పనుల పేరుతో వంద కోట్లతో సభ నిర్వహించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు ఆలోచనచేయాలన్నారు. మంథని ఎమ్మెల్యే రాబోయే రోజుల్లో వేల కోట్లు సంపాదించుకోవాలనే ఆలోచనతో ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు వెచ్చించాడా అని ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఏడాది కాలంలో యువకులకు ఏమీ చేయకుండా యువ వికాస్ పేరుతో సభ నిర్వహించి కనీసం యువకుల కోసం ఏం చేస్తారనే విషయం కూడా చెప్పక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. అంతేకాకుండా చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ముఖ్యమంత్రి సభకు పైసలు ఇచ్చి జనాలను తరలించారని, తన 30ఏండ్ల రాజకీయ జీవితంలో ముఖ్యమంత్రి సభకు ఇలా తరలించడం ఏనాడు చూడలేదని విమర్శించారు. యువ వికాస్ సభ నిర్వహించిన రోజు పెద్దపల్లి జిల్లాకే చీకటి దినమని ఆయన అన్నారు. ఇప్పటికే మార్పు, ఇందిరమ్మ రాజ్యం, ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ పార్టీ అనాధిగా చీకట్లోనే ఉంచిందనడానికి నిలువెత్తు సాక్ష్యమైందన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాలను బంద్ చేసి బస్సులను వాడుకుని ఒక్కరోజు పిల్లలకు చదువు లేకుండా చేశారని ఆయన అన్నారు. అంతేకాకుండా సీఎం వస్తున్నాడని దారి మళ్లింపు చేశారని, కరీంనగర్ నుంచి మంథనికి రావాలంటే మంచిర్యాలకు వెళ్లేలా రూట్ మ్యాప్ చేశారని, ప్రధాన మంత్రి స్థాయి నాయకులు వచ్చినా ఇంత పెద్దగా దారి మళ్లింపు ఉండదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం ప్రజల నుంచి ప్రమాదం పొంచి ఉందని భయపడి ప్రజల దాడి నుంచి బయటపడటానికే వంద కోట్లు ఖర్చు చేసిండ్లని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం పెద్దపల్లి సభపై ఆలోచన చేయాలని, మంథని ఎమ్మెల్యే వంద కోట్లు వెచ్చించి ఇంత పెద్ద ఎత్తున ఎందుకు చేశాడని, ఇంత మందిని ఎందుకు తరలించాడని ఆలోచన చేయాలన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచన చేయాలని సభలతోప్రజలకు ఒరిందేమీ ఉండదని, ప్రజాపాలనపై దృష్టిసారించి ప్రజలకు అవసరమయ్యే అభివృద్ధి పనులు చేయాలని ఆయన హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పలువురు బిఆరెస్ నాయకులు ఉన్నారు.

# జాతీయ అప్రెంటిస్ షిప్ మేళనీ సద్వినియోగం చేసుకోగలరు



సంగారెడ్డి జిల్లా/ పటాన్చెరు టౌన్ డిసెంబర్05 (వుదయం ప్రతినిధి):
ప్రభుత్వ ఐటిఐ పటాన్చెరులో డిసెంబర్ 9 ,2024 రోజున ఉదయం 9 గంటల 30 నిమిషాలకు సంగారెడ్డి జిల్లాకు చెందిన జాతీయ అప్రెంటిస్ షిప్ మేళ నిర్వహించబడుతుందని, ప్రముఖ కంపెనీల నుంచి ప్రతినిధులు పాల్గొంటారని, SSC ITI , ఇంటర్ పూర్తిచేసిన ఆసక్తి కల అభ్యర్థులు సంబంధిత ( www.apprenticeshipindia.gov.in ) వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకొని మేళాలో పాల్గొని, ఈ సదవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా ప్రభుత్వ ఐటిఐ పటాన్చెరు ప్రిన్సిపాల్ ఇంచార్జ్ శ్రీ వీర మల్లేష్ గారు ఓ ప్రకటన విడుదల చేశారు. పూర్తి వివరాలు పైన తెలిపిన వెబ్ సైట్ ను సందర్శించగలరు

# సీఎం కప్ పోటీలకు పేర్లను నమోదు చేసుకోవాలి

జన్నారం,డిసెంబర్ 5(వుదయం విలేఖరి) సీఎం కప్ పోటీలలో పాల్గొనే వారు తమ పేర్లను తప్పకుండ ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని ఎంపీడీవో శశికళ,తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి,ఎంఈఓ విజయ్ కుమార్ సూచించారు.ఈ పోటీలు గ్రామస్థాయిలో డిసెంబర్ 7,8 ,మండల స్థాయిలో 10,11,12 తేదీల్లో పోటీలు నిర్వహించబడునని వారు పేర్కొన్నారు.పోటీలకు 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే ఆన్లైన్లో 6వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ప్రభుత్వ వెబ్ సైట్ సీఎంకప్2024.తెలంగాణ.గవర్నమెంట్.ఇన్ లో నమోదు చేసుకోవాలని అన్నారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్లేష్ యాదవ్ ఎన్నిక



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు టౌన్ డిసెంబర్05(వుదయం ప్రతినిధి):
ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పటాన్చెరు పట్టణానికి చెందిన సీనియర్ యువ నాయకుడు కొత్తగొల్ల మల్లేష్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆన్లైన్ ఓటింగ్ ద్వారా జరిగిన ఎన్నికల్లో.. అత్యధిక ఓట్లతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జిల్లా మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆశీస్సులతో జిల్లా వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పటాన్చెరులో పై హెల్త్ క్యాన్సర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

సంగారెడ్డి జిల్లా, పటాన్చెరువు టౌన్ డిసెంబర్05(వుదయం ప్రతినిధి):
పై హెల్త్ క్యాన్సర్ హాస్పిటల్ సౌజన్యం తో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను చేయబోతున్నారు. ఈ ఆదివారం ( 08 డిసెంబర్ 2024) ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ పటాన్చెరు పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న సాయి గణేష్ హాస్పిటల్ వద్ద ఈ పరీక్షలను నిర్వహించనున్నట్లు పై హెల్త్ బృందం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పరీక్షలలో భాగంగా పురుషులకు జనరల్ బాడీ చెకప్, ఊపిరితిత్తుల ఆరోగ్య పరీక్షలతో పాటుగా ప్రోస్టేట్ క్యాన్సర్ పరీక్ష కోసం పీఎస్ఏ వంటి పరీక్షలు చేయనున్నారు.

అలాగే మహిళలకు దాదాపు 6500 వేల రూపాయల విలువైన జనరల్ బాడీ చెకప్, ఊపిరితిత్తుల ఆరోగ్య పరీక్షలతో పాటుగా రొమ్ము కాన్సర్ పరీక్షల కోసం మామోగ్రఫీ, సర్వైవకల్ క్యాన్సర్ పరీక్ష కోసం పాప్ స్మియర్ పరీక్షలను సైతం ఉచితంగానే చేయనున్నామని ఆ ప్రకటన లో తెలిపారు. మరిన్ని వివరాల కోసం 92814 48102 , 99899 30014 లను సంప్రదించవచ్చు.

# శాయంపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నాగరాజు



శాయంపేట:05 (వుదయం ప్రతినిధి) శాయంపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శాయంపేట గ్రామానికి చెందిన సాధు నాగరాజు ఎన్నికయ్యారు. ఇటీవల నిర్వహించిన పార్టీ అంతర్గత ఎన్నికల్లో ఆయన అత్యధికంగా ఓట్లు సాధించి గెలుపొందాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసిన యూత్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి ఎన్నికకు సహకరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మున్నూరు కాపు మహిళా పరస్పర సహాయ వినియోగదారుల సంఘం తెలంగాణ స్టేట్ డైరెక్టర్ గా బొజ్జం రజిత.



పరకాల డిసెంబర్ 5 (వుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా ములుగు గ్రామంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ అది శ్రీనివాస్ మరియు సర్దార్ పుట్ట పురుషోత్తం రావు పటేల్ అధ్యక్షతన మున్నూరు కాపు మహిళా పరస్పర వినియోగదారుల ఎలక్షన్ సంఘం ద్వారా అధ్యక్ష కార్యదర్శులు మరియు 18 మంది డైరెక్టర్లను ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా హనుమకొండ జిల్లా పరకాల పట్టణానికి చెందిన బొజ్జం రజిత రమేష్ ను తెలంగాణ స్టేట్ సొసైటీ డైరెక్టర్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సంఘంలో చాలా మంది మహిళలు పోటీలో ఉండగా చివరకు బొజ్జం రజిత రమేష్ ని విజయం వరించింది. ఈ నియామక పత్రాన్ని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డైరెక్టర్ బొజ్జం రజిత మాట్లాడుతూ తన మీద నమ్మకముతో అప్పగించిన బాధ్యతను బాధ్యత యుతంగా నిర్వహిస్తూ మున్నూరు కాపు మహిళా పరస్పర సహాయ వినియోగదారుల సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని తన నియమాకానికి సహకరించిన మున్నూరు కాపు సంఘం పెద్దలకు మరియు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయులపై దాడులను అరికట్టాలి



పెద్దవంగర, డిసెంబర్ 5 (వుదయం ప్రతినిధి):సామాన్యులను గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులపై సమాజంలో జరుగుతున్న దాడులను అరికట్టాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమారపు ఐలయ్య అన్నారు. గురువారం మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ ఆధ్వర్యంలో చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మధ్యాహ్నం బోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐలయ్య, సతీష్ మాట్లాడుతూ.. మహబూబ్ నగర్ జిల్లా బాదేపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని మందలించాడనే నేపంతో వ్యాయామ ఉపాధ్యాయుడు వడన్న పై సదరు విద్యార్థి తండ్రి దాడి చేయడాన్ని ఉపాధ్యాయ లోకం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఉపాధ్యాయులు తమ సొంత పిల్లల కంటే ఎక్కువగా శ్రద్ధ తీసుకొని తమ విద్యార్థులకు క్రమశిక్షణను అలవర్చడానికి ఒక వైపు ప్రయత్నిస్తుంటే.

..దాన్ని నెపంగా తీసుకొని ఉపాధ్యాయులపై విద్యార్థుల తల్లిదండ్రులు, వారి సంబంధీకులు ఉపాధ్యాయులను లక్ష్యంగా చేసుకొని భౌతిక దాడులకు దిగడం హేయమైన చర్య అన్నారు. విద్యా బుద్దులు నేర్పుతున్న ఉపాధ్యాయులపై ఆకారణంగా దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నేటి విద్యార్థులు, యువత సామాజిక రుగ్మతలకు అలవాటు పడి, సామాజిక మాధ్యమాల ద్వారా చెడు లక్షణాలకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు సమాజంలో సరైన రీతిలో ప్రవర్తన నియమాలు, నైతిక విలువలను నేర్పుతూ.. విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయుల పైన దాడి చేయడం అమానుషం అన్నారు. ఈ ఘటన తో పాటుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా రాయచోడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు యాజస్ అహ్మద్ పై విద్యార్థులు, బయటి వ్యక్తులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మరణించిన ఉపాధ్యాయుడికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునారావృత్తం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని,లేనియెడల విద్యార్థులను చక్కదిద్దే చొరవకు ఉపాధ్యాయులు పూనుకోవడానికి జంకే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఉపాధ్యాయులకు,సమాజానికి మధ్య అంతరాలు ఏర్పడడానికి ప్రభుత్వ విధానాలే కారణమని బహిరంగంగా ప్రభుత్వ పెద్దలు ఉపాధ్యాయులను లక్ష్యంగా చేసుకొని మాట్లాడడమే ఇలాంటి ఘటనలకు కారణమవుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇట్టి ఘటన ను నిరసిస్తూ జడ్.పి.హెచ్.ఎస్ చిట్యాల యందు భోజన విరామ సమయంలో నిరసనను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాకయ్య, యుగేందర్ ,నరేష్,మల్లేశం, కోటేశ్వర్,హరిసింగ్,విజయలలిత, రమేష్,ప్రభాకర్,రాజేందర్, విద్యా సాగర్ , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ సెమీ క్రిస్మస్ వేడుకలు



కోదాడ అనంతగిరి డిసెంబర్ 5(వుదయం)అనంతగిరి మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు కర్మేలు ప్రార్ధన మందిరము నందు పాస్టర్స్ అసోసియేషన్ సెక్రటరీ పాస్టర్ రాజేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిషప్ దుర్గం ప్రభాకర్ బైబిల్ సందేశకులుగా పాస్టర్ ప్రశాంత్ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య క్రీస్తు యొక్క ప్రేమను దయలత్వాన్ని అవాలంభించాకోవాలని అన్నారు అయన మానవాలి కి చేసిన ప్రాణ త్యాగాన్ని వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి వచ్చిన భక్తులకు అందచేశారు . పాస్టర్ రాజేష్ పాల్గొన్న భక్తులందరికీ ప్రేమవిందు ఇచ్చి గౌరవించారు ఇంకా ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జి ఆర్ అబ్రహం కోఆర్డినేటర్ యమ్ సుందర్రావు అనంతగిరి మండల ప్రెసిడెంట్ డానియల్ నాయక్,కోదాడ మండల ప్రెసిడెంట్ శాంతవర్ధన్, ఏసురత్నం అనంతగిరి మండల కమిటీ సభ్యులు శామ్యూల్ ఆనంద్ రావిపాల్ ,హరిగోమ్స్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# సీఎం కప్ ఆటల పోటీల నిర్వహణ పై అవగాహన



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 05(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారంఎంపీడీఓ వెంకటేశ్వర్లు సీఎం కప్ ఆటల పోటీల నిర్వహణ పై పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహాదేవపూర్ మండలంలోని అన్ని గ్రామా పంచాయతీలలో ఉత్సాహవంతులైన క్రీడాకారుల నుండి సీఎం కప్ క్రీడలలో పాల్గొనుట కోసం http://cmcup2024.telangana.gov.in పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని,రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులతో ఈనెల 7 , 8 తేదీలలో గ్రామపంచాయతీ స్థాయిలో క్రీడలు నిర్వహించాలని అన్నారు. గ్రామస్థాయిలో గెలుపొందిన అభ్యర్థులతో ఈనెల 10వతేది నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలో సూరారం, కాళేశ్వరం , మహాదేవపూర్ లలో క్రీడా పోటీలు నిర్వహించబడతాయని, మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో సీఎం కప్ నిర్వహణ పై ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మహాదేవపూర్ ఎంఈఓ ప్రకాష్ బాబు మరియు, పంచాయతీ కార్యదర్శిలు సమ్మయ్య, మంజూర్, సృజన్, కల్పనా, అంజలి, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారంటీల గారడి.

## 6 అబద్ధాలు... 66 మోసాలు..



) జుక్కల్ మండల డిసెంబర్05(వుదయం ప్రతినిధి): కేంద్రంలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తయినందున 6 గ్యారంటీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, 66 అబద్ధాలతో ప్రజలను మభ్య పెడుతున్నారంటూ నిరసన తెలిపారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో బీజేపీ నాయకులు మాట్లాడారు. ఏడాది కాలం పూర్తి చేసుకున్న కాంగ్రెస్ పాలనపై 66 అబద్ధాలు, 6 గ్యారెంటీల మోసాల గురించి వివరించారు. అనంతరం అక్కడి నుంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే అరుణతార మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై విడిచిపడ్డారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల నుంచి క్రియాశీల కార్యకర్తలు హాజరైనట్లు నాయకులు విష్ణు తెలిపారు. ఇందులో శివాజీ పటేల్, ప్రశాంత్ పటేల్ పాల్గొన్నారు.,

# అంగరంగ వైభవంగా నరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట



కామారెడ్డి జిల్లా జుక్కల్ డిసెంబర్05(వుదయం ప్రతినిధి): మండలంలోని కౌలాస్ గ్రామంలో నరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన గురువారం నాడు అంగరంగ వైభవంగా జరిగిందని గ్రామ పెద్దలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో విగ్రహాన్ని ఊరేగింపుగా గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని ముఖ్యమైన కూడా లేదా విగ్రహాలని ప్రజలు పూజలు అందించి కమ్మర్ తీసిన పెద్దలను చాటారు. గ్రామంలో ఇప్పటివరకు నరసింహస్వామి విగ్రహం లేకపోవడంతో గ్రామస్తులు అంతా ఏకమై విగ్రహం చేయించడం జరిగింది గురువారం నాడు గ్రామంలో గ్రామస్తులు గ్రామస్తులు సుఖ సంతోషాలతో ఉండాలని దీవెన లు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# సమగ్ర శిక్షా ఉద్యోగల సమస్యలు పరిష్కారించాలి



గంగారం డిసెంబర్05(వుదయం ప్రతినిధి): సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ ఈ నెల 6, 7న రిలే నిరాహార దీక్ష చేపడుతున్నట్లు గంగారం ఎంఇఓ రమాదేవికి ఉద్యోగులు దీక్ష పత్రం అందజేశారు. చాల సంవత్సరాలనుండి చాలి చాలని వేతనాలతో పని చేస్తున్నట్లు వాపోయారు. గత సంవత్సరం ముఖ్య మంత్రి ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు ఇచ్చిన హామీ నేరవేర్చలని కోరారు. ఈ రెండు రోజుల్లో ప్రభుత్వం నుంచి అనుకూల స్పందన రాకుంటే ఈ నెల 9 నుంచి సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సి ఆర్ పి లు గిరిబాబు, అశోక్, ఉపేందర్ పాల్గొన్నారు.

# సర్వే చేసి చర్యలు తీసుకుంటారా...?





లక్షెట్టిపేట, డిసెంబర్ 05:( వుదయం ప్రతినిధి):- పట్టణంలోని ఇటిక్యాల చెరువు బఫర్ జోన్ లో శ్రీ చైతన్య స్కూల్ ను నిర్మించినట్లు ఆరోపిస్తూ సీ ఐ టీ యూ జిల్లా నాయకులు దుంపల రంజిత్ ప్రజావాణి లో ఫిర్యాదు చేయడం పై గురువారం రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. స్కూల్ బిల్డింగ్ బఫర్ జోన్ పరిధిలో ఉందా? లేదా అనేది త్వరలో తెల్చునున్నట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా పాఠశాలతో పాటు చుట్టూ పక్కల నిర్మాణాల కొలతలు కూడా అధికారులు సేకరించారు. ఇరిగేషన్ రూల్స్ ప్రకారం ఎన్ ఓ సీ (నిరంభ్యంతర పత్రం )లు లేకుండానే బఫర్ జోన్ లో శాశ్వత నిర్మాణాలు జరిగినట్టు తెలుస్తోంది. కాగా ఇప్పటికే పలుమార్లు సర్వేల పేరుతో కాలయాపన చేసిన అధికారులపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోంది. అధికారులు 'మామూలు'గానే తీసుకుంటూ అక్రమార్కుల పాలిట అండగా నిలుస్తున్నారనే విమర్శలున్నాయి. తూ తూ మంత్రం సర్వేలతో కాలం గడుపుతున్నారని, కబ్జాదారులకు కొమ్ము కాస్తున్నారనే విమర్శలున్నాయి. గతంలో ఈ పాఠశాలలో అనుమతులు లేకుండా తరగతులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై అప్పటి ఏం ఈ ఓ కాసుల రవీందర్ పాఠశాల తరగతి గదులను సీజ్ చేశారు. ఈ సర్వే పై తహసీల్దార్ దిలీప్ కుమార్ ను వివరణ కోరగా, రేపు పూర్తి స్థాయిలో వివరాలు అందజేస్తామని మీడియాకు తెలిపారు. ఇదిలా ఉండగా ఇటీవల ఓ ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చెరువు అక్రమణ విషయంలో పార్టీలకతీతంగా, హోదాలకు అతీతంగా ఎవరూ ఉన్నప్పటికీ వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అధికారుల చర్యలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే మరి!

# నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన మహమ్మద్ అజీమ్ భాయ్ కి ఘన సన్మానం



కోదాడ డిసెంబర్ 5(వుదయం) బుధవారం వెలువడిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలలో కోదాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మహమ్మద్ అజీమ్ భాయ్ 2,800 ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా టిపిసిసి డెలిగేటి లీడర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆధ్వర్యంలో హాజీం బాయ్ ని ఘనంగా సన్మానించారు.

అనంతరం లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ, అజీమ్ కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, భారీ నీ టిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో, పార్టీ కొరకు ఆహోర్నిశలు కృషి చేయాలని సూచించారు. అనంతరం అజీమ్ మాట్లాడుతూ, ఆన్లైన్ లో ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన యువతీ,యువకులకు ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియజేస్తూ, తను కోదాడ నియోజకవర్గానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని యువజన కాంగ్రెస్ యువ నాయకునిగా కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు కొరకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు .ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కొమరగిరి రంగారావు,బాజాన్, మునీర్, ఇమ్రాన్, సూరజ్, షరీఫ్ బాబా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నియంతృత్వ పాలన ..గాడి తప్పిన విద్యావ్యవస్థ



తుంగతుర్తి నియోజకవర్గం, డిసెంబర్ 5 ,(వుదయం ప్రతినిధి) రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో విద్యావ్యవస్థ గాడి తప్పిందని బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ , బిఆర్ఎస్వి సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ శోభన్ అన్నారు.గురువారం రోజు సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలను సందర్శించడానికి వచ్చిన బిఆర్ఎస్వి నాయకులను ప్రిన్సిపాల్, పోలీసులు అనుమతిని నిరాకరించి అడ్డుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ శోభన్ మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియంతృత పాలన కొనసాగిస్తున్నదని,గతంలో కేసీఆర్ సంపదను పెంచి ప్రజలకు పంచితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను ముంచి దోచుకుంటుందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంకేసీఆర్ స్థాపించిన గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించక పోవడం విడ్డూరమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 మంది విద్యార్థులు గురుకులాలలో చనిపోవడం చాలా బాధాకరం అని అన్నారు.ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం వలన విద్యావ్యవస్థ గాడి తప్పి అస్తవ్యస్తంగా మారాయని అన్నారు.మెనూ ప్రకారం భోజనంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రభుత్వ విధానంలో మార్పు రాకుంటే తగిన గుణపాఠం చెప్తామని తీవ్రంగా మండిపడ్డారు.

# పేషెంట్లకు చీరలు పంపిణీ

- మంత్రి దామోదర-కూతురు త్రిష పుట్టినరోజు సందర్భంగా..
- జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు చీరలు పంపిణీ..
- కాంగ్రెస్ మహిళా యువ నాయకురాలు: మంజుల గౌడ్





ఆందోల్ , డిసెంబర్05(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తో పాటు ఆయన కుమార్తె త్రిష మణికంఠ ల పుట్టినరోజు ఒకేరోజు కావడం విశేషం. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం జోగిపేట పట్టణంలోని పబ్బతి వీర హనుమాన్ మందిరం వద్ద మంత్రి దామోదర రాజనర్సింహ వీరాంజనేయ స్వామి దర్శనం అనంతరం జోగిపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు మంత్రి దామోదర్ రాజనర్సింహ కి గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేకు కట్ చేసిన మంత్రికి నాయకులు,ప్రజాప్రతినిధులు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆందోల్ మండలం తాలేల్మ గ్రామానికి చెందిన తెలుగు టీచర్ కృష్ణ గౌడ్ "త్రిషమ్మ సుగుణాల కల్పవల్లి.. త్రిషమ్మ తండ్రికి తగిన రూపం.. అనే శీర్షిక గేయం ఎన్నికల నుండి ఇప్పటివరకు ఆ పాటకు ఆదరణ తగ్గలేదని చెప్పుకోవచ్చు. స్వయానా ఆ పాట రాసిన రచయిత వదిన మంజుల గౌడ్ జోగిపేట పట్టణంలో చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధి కొనసాగించుకుంటుంది. ఈమె పూర్తిగా దామోదరతో పాటు కూతురు త్రిషమ్మకి దగ్గరగా అని చెప్పుకోవచ్చు. గురువారం తండ్రి కూతుళ్ళ పుట్టినరోజు కావడంతో ఆమెకు తోసిన సహాయంగా జోగిపేట పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేషెంట్లకు తన చిరుకానుకగా చీరలను బహుకరించారు. ఈ సందర్భంగా చిరుకానుకలు అందుకున్న పేషెంట్లు మాట్లాడుతూ.. తండ్రి కూతుర్లు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారన్నారు.

# రాష్ట్ర వ్యాప్త ఆటోల బంద్ కు బి ఆర్ టి యు సంపూర్ణ మద్దతు.

నర్సంపేట డిసెంబర్05(వుదయం ప్రతినిధి): బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోన యువరాజు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని మహాలక్ష్మి పథకంతో రోడ్డున పడ్డ ఆటోడ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న జరిగే రాష్ట్రవ్యాప్త ఆటోల బందు కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతుందని యువరాజు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఆటో డ్రైవర్ కి 10000 రూపాయలు ఇస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి మాట తప్పారని మహాలక్ష్మి పథకంతో నష్టపోతున్న ఆటో డ్రైవర్ను ఆదుకుంటామని చెప్పి మాట తప్పిందని రెక్క ఆడితే డొక్కా నిండని ఆటో డ్రైవర్ల కు మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా రేవంత్ సర్కార్ నిర్ణయాలు ఉన్నాయని ఉపాధి లేక ఫైనాన్స్లో ఆటోలు తీసుకొని జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వారి కుటుంబాలను 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



ప్రతి ఆటో డ్రైవర్ కు నెలకు పదివేల రూపాయలు భృతి ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 1000 కోట్ల రూపాయలతో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికి ఆ ఊసే లేదని అన్నారు. లైసెన్స్ పొందిన కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి లేబర్ శాఖ ద్వారా 5 లక్షల ఎక్స్గ్రేషియా గత ప్రభుత్వంలో చెల్లించేదని ఇప్పుడు ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మిక కుటుంబాలకు ఆ ఎక్స్రేషన్ డబ్బులు అందటం లేదని ప్రభుత్వం చెల్లించవలసిన ప్రీమియం ఎల్ఐసి సంస్థకు చెల్లించకపోవడమే ఇందుకు కారణం అని అన్నారు. రాష్ట్రంలో రోడ్డు టాక్సీ, ఫిట్నెస్, ఇన్సూరెన్స్ ల పేరుతో ఆర్టీవో అధికారుల వేధింపులు కూడా ఎక్కువ అవుతున్నాయని గత ప్రభుత్వం శాశ్వతంగా రోడ్డు టాక్స్ ను మాఫీ చేసి ప్రభుత్వమే చెల్లించిందని గుర్తు చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగా ఉపాధ్యాయులకు చిరు సత్కారం.

## మండల విద్యాశాఖాదికారి ఎస్ .రమాదేవి.

పరకాల డిసెంబర్ 5 (వుదయం ప్రతినిధి): ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పరకాల భవిత కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్ రమాదేవి అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ మండలంలోని ధీవ్యాంగుల పిల్లలకు భవితా సెంటర్ లో ఐ.ఈ.ఆర్. పి ఉపాధ్యాయులు చేస్తున్న భోధన చాలా బాగుందని, ఈ సౌకర్యాలను మండలంలోని ధీవ్యాంగుల పిల్లలందరూ ఉపయోగించు కోవాలని తెలియజేశారు. ఇందులో భాగంగా మండలంలో పనిచేస్తున్న ధీవ్యాంగా ఉపాధ్యాయులకు చిరు సత్కారం మరియు పిల్లలకు భాహుమతులు ప్రధానం చేశారు.
ఈ కార్యక్రమంనకు మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు
సి హెచ్.మధు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పరకాల ప్రధానోపాధ్యాయులు
ఎం. డి.గౌస్ ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు
డి.తిరుపతి రావు భవితా సెంటర్ ఇంచార్జ్ జి. రమాదేవి ఉపాధ్యాయులు ఆర్.సంధ్య ఎం.సంధ్యారాణి,



ఏ సరోజన ఎం.ఆర్.సి సిబ్బంది శ్రీనివాస్, మహేందర్, సి. ఆర్. పి లు రఘుబాబు శ్రీలత పార్ట్ టైమ్ ఉపాధ్యాయులు సారంగపాణి, జ్యోతి. పిల్లల తల్లి తండ్రులు , పిల్లలు పాల్గొన్నారు.

# సింగరేణి డే ఏర్పాట్లపై జీఎం సమీక్ష



బెల్లంపల్లి, డిసెంబరు05 (వుదయం ప్రతినిధి) ఈ నెల 23 తేదీన నిర్వహించనున్న సింగరేణి డే ఏర్పాట్లపై అన్ని విభాగాల అధిపతులతో గోలేటిలోని జీఎం కార్యాలయంలో జీఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీ భీమన్న మైదానం లో లైటింగ్, బ్యాండ్, సౌండ్ సిస్టం, కళా బృందాలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని జీఎం సూచించారు. హరిత గృహాల ఎంపిక, దీపాలంకరణ పోటీల నిర్వహణ పై సూచనలు చేశారు. పిల్లల ఆట వస్తువులు
, గృహోపకరణాలు, తినుబండారాలు వంటి స్టాల్ ల ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. సమావేశంలో ఎస్ ఓ టూ జీఎం కె రాజమల్లు , ఏరియా ఇంజినీర్ భీమ్ రావ్ జాడే, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, ఎస్ఈ (సివిల్) మదీనా బాషా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహణ కలెక్టర్

బోడపాటి వరప్రసాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిసెంబర్05(వుదయం ప్రతినిధి): బ్యూరో ముందుగానే ప్రకటించిన తేదీలో ఉదయం 9 గంటల నుంచి సంబంధిత రెవెన్యూ గ్రామంలో సదస్సులు ప్రారంభం.. ఏ గ్రామంలో ఏరోజు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారో అధికారులు ముందుగానే తెలియజేస్తారు తహసిల్దారు నేతృత్వంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులతో కూడిన బృందాలు రెవెన్యూ సదస్సులో పాల్గొంటాయి..22%ఖ%, ఫ్రీ హోల్డ్ భూ ఆక్రమణలకు సంబంధించి సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి..భూ వివాదాలు లేకుండా చర్యలు చేపట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్క్షేత్రస్థాయిలో భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి డిసెంబర్ 6 నుంచి 2025 జనవరి 8 వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వో, మండల సర్వేయర్, ఎండోమెంట్స్ , వక్ఫ్ బోర్డ్ ,రిజిస్ట్రేషన్ ,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ల ప్రతినిధులతో కూడిన బృందాలు ప్రతి గ్రామంలో పర్యటించి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సంబంధిత సమస్యలపై ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారన్నారు. ప్రత్యేకంగా 22%ఖ%, ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి భూ ఆక్రమణల పై సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారాలు పొందాలని ప్రజలకు సూచించారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను గ్రీవెన్స్ రెడ్రసెల్ పోర్టల్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మాడ్యూల్లో ఎప్పటికప్పుడు నమోదు చేయడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో షెడ్యూలు ప్రకటించి, సదస్సు నిర్వహణకు ముందే సదరు గ్రామానికి సంబంధిత అధికారులు సమాచారం ఇస్తారన్నారు. భూ వివాదాలు తగ్గించేలా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని భూ సమస్యల పరిష్కారానికి ప్రజల నుంచి ఎటువంటి రుసుము వసూలు చేయరని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత రెవెన్యూ గ్రామంలో ముందుగానే ప్రకటించిన తేదీలో ఉదయం 9 గంటలకు రెవెన్యూ సదస్సులు ప్రారంభమవుతాయన్నారు. సంబంధిత మండల తహసిల్దార్ రెవెన్యూ గ్రామంలో అన్ని ప్రాంతాలను పర్యటించి గ్రామసభ లేదా రెవెన్యూ సదస్సులు జరిగే ప్రాంతంలో ఈ సదస్సులు యొక్క ఉద్దేశం ఏమిటో ప్రజలకు వివరిస్తారన్నారు. అనంతరం ఫిర్యాదు దారుల నుంచి అర్జీలను స్వీకరించి వారికి అక్నాలెడ్జిమెంట్ ఇస్తారన్నారు. వీలైతే సంబంధిత సమస్యకు సంబంధించి క్షేత్రస్థాయి విచారణ అక్కడే జరుపుతారని..లేనిపక్షంలో ఏ రోజున ఏ సమయంలో తహసిల్దార్ నేతృత్వంలోని బృందం విచారణ జరుపుతారో ప్రకటిస్తారన్నారు. రీ సర్వే జరిగిన గ్రామాలలో కొత్తగా తయారుచేసిన ఆర్ఓఆర్ను చదివి వినిపించి సమస్యలు ఏదైనా ఉంటే నమోదు చేసుకుంటారన్నారు. భూ సంబంధిత వివాదాలు గ్రామంలో ఏవైనా ఉంటే సంబంధిత వ్యక్తులు/ సంస్థలు తహసిల్దార్ సమక్షంలో ఒక ఒప్పందానికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు.



రాష్ట్రస్థాయి బృందాలు రెవెన్యూ సదస్సులు అందిన ఫిర్యాదుల స్థితిగతులను ఆన్లైన్ ద్వారా మానిటర్ చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలున్న ప్రజలు పాల్గొని తమ సమస్యలకు పరిష్కారాలు పొందాలని కలెక్టర్ తెలిపారు.

# ఆరాధ్య ఫౌండేషన్ నాయకునికి పరామర్శ



తుంగతుర్తి/జాజిరెడ్డిగూడెం, డిసెంబర్ 5,(వుదయం ప్రతినిధి): తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని జాజిరెడ్డి గూడెం మండల కేంద్రానికి చెందిన ఎర్ర జెండా బాటలో నడిచిన ఆరాధ్య ఫౌండేషన్ మండల నాయకుడు కొమ్ము విజయ్ తల్లి మరణించడం జరిగింది. మృతురాలి పార్దివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమ కారులు, ఆరాధ్య ఫౌ%శీ%డేషన్ ఛైర్మెన్ డాక్టర్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్. ఈ కార్యక్రమంలో ప్రజలు, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా ప్రభాస్ ఎన్నిక

కొండపాక డిసెంబర్05(వుదయం ప్రతినిధి): కొండపాక మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా వెలికట్ట గ్రామానికి చెందిన మెరుగు ప్రభాస్ ఎన్నికయ్యారు. రెండు నెలల కింద ఆన్లైన్ పద్ధతిలో జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ యూత్ ఓటర్లు నన్ను మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికై పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల అండదండలతో పార్టీ అభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఎన్నికల్లోనా గెలుపుకు పూర్తి సహకారాలు, దీవెనలు అందించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి,



యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి , కొండపాక కుక్కునూరు పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగరావు, వీరపాక శ్రీనివాస్ రెడ్డి, వెలికట్ట గ్రామ అధ్యక్షుడు పెరుగు తిరుపతి, సీనియర్ నాయకులకు, కార్యకర్తలందరికి ధన్యవాదములు తెలిపారు.

# తాండూరులో ప్రభుత్వ ధాన్యం కొనుగోళ్లు నిల్

## ప్రైవేటుకు మొగ్గు భువుతున్న రైతులు నష్టపోతున్న అన్నదాతలు

బెల్లంపల్లి, డిసెంబరు05 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా రైతన్నకు తేమ నిబంధనలు శాపంగా మారాయి. తాండూర్ మండలం లో పీఏసీఎస్ సహకార సంఘం ఆధ్వర్యంలో రేచిని అచలపూర్ తాండూరులో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ధాన్యంలో తేమ శాతం అధికంగా ఉండడంతో కొనుగోళ్లు ముందుకు సాగడం లేదు. ధాన్యంలో తేమ 17 నుంచి 24 శాతం వరకు ఉంటోంది. దీంతో ధాన్యాన్ని మళ్లీ అరబెట్టుకుని తీసుకురావాలని కేంద్రాల నిర్వాహకులు చెప్పడంతో ధాన్యంలో తేమ 14 నుంచి 17 శాతంలోపే ఉండా లని కొనుగోలు కేంద్రాల సిబ్బంది చెబుతున్నారు. పొలాల్లో వరికోత యంత్రాల ద్వారా కోసిన ధాన్యాన్ని వెంటనే కేంద్రాలకు తరలించడంతో తేమ శాతం అధికంగా ఉంటుంది. దీనికి తోడు గడ్డి, తాలు ఉంటుందని, ఆరబెట్టి శుభ్రం చేసిన ధాన్యం తెస్తే ప్రభుత్వ ధర దొడ్డు రకం క్వింటాలుకు రూ. 2300, సన్నాలకు రూ.2320 ప తోపాటు బోనస్ రూ.500 ఇస్తామని అధికారులు చెబుతున్నారు.తేమ పేరుతో ధాన్యాన్ని కేంద్రాల సిబ్బంది కొనుగోలు చేయకపోవడంతో రైతులు ప్రైవేటు వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రైవేటు వ్యాపారులు తేమ శాతంలో కొంతమేర వెసలుబాటు కల్పిస్తుండటం, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలకు కొంచెం అటుఇటుగా ప్రైవేటులోనూ లభిస్తుండటంతో రైతులు మొగ్గు చూపుతున్నారు. కొందరు రైస్మిల్లర్లు వ్యాపారుల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వాతావరణ భయంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముతున్నారు. తేమ 25 నుంచి 30 శాతంపైగా ఉండ టంతో తడి ధాన్యం అమ్మితే తూకాల్లో కలిసి వస్తుందని, తేమశాతం తగ్గేవరకు ఉంటే నష్టపోతామన్న ఆలోచనతో రైతులు ప్రైవ్రేటు వ్యాపారులకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఎండ లేకపోవడంతో ఆరబోసిన ధాన్యంలో తేమ శాతంలో మార్పు రావడంలేదు. కల్లాల వద్ద కాపలా ఉండడం, అకాల వర్షాలకు పంట కాపాడుకోవడం కష్టమని భావించిన రైతులు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నట్లు సమాచారం.



మరోవైపు సన్నాలకు ప్రభుత్వం క్వింటాల్కు రూ.500 బోనస్ ప్రకటించినప్పటికీ కొన్ని రకాల ధాన్యానికి బయటి మార్కెట్లోనే అధిక రేటు గిట్టుబాటు అవుతున్నందున వ్యాపారులకు పంటను విక్రయించే ఆలోచనతో రైతులు ఉన్నారు.
వానాకాలం సీజన్కు సంబంధించి మండలంలో మూడు కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటి వరకు గురువారం నాటికి క్వింటాలు ధాన్యం కూడా ప్రభుత్వం కొనుగోళ్లు చేయకపోవడం కొస మెరుపు
బోనస్పై అవగాహన లేమి....!
సన్నరకం ధాన్యంపై ప్రభుత్వం క్వింటాల్కు రూ. 500 బోనస్ ప్రకటించింది. బోనస్ వానాకాలం పంటకు వర్తింపజేస్తుండగా, యాసంగిపై రైతుల్లో సందేహాలు నెలకొన్నాయి. ఈ విషయమై అధికారులు అవగాహన కల్పించడం లేదు. ప్రభుత్వం చెబుతున్న సన్నాల్లోనూ అనేక రకాలు ఉన్నట్లు రైతులు పేర్కొంటున్నారు. వాటిపై అవగాహన కల్పించాల్సి ఉండగా, ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో ఏ రకం సాగు చేయాలో అయోమయంలో రైతులు ఉన్నారు. మండలంలోని భూముల తత్వం, రైతులకు గిట్టుబాటు అయ్యే విధంగా విత్తనాలు వేయడంపై ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించాల్సి ఉండగా అవి కానరావడం లేదు. యాసంగి సీజన్లోనైనా సన్నరకాలపై అవగాహన కల్పించాలని రైతులు కోరుతున్నారు.

# విద్యార్థి భవాని ని అభినందించిన సెయింట్ పీటర్ స్కూల్ యజమాన్యం



హనుమకొండ, డిసెంబర్ 05(వుదయం జిల్లా ప్రతినిధి) : రంగారెడ్డి జిల్లాలో నిర్వహించినటువంటి రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించినటువంటి పోటీలలో సెయింట్ పీటర్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ఏడవ తరగతి విద్యార్థిని భవాని ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా నుండి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి లో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా భవానిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు మత్యాస్ రెడ్డి, డైరెక్టర్ గోపు సునీత రెడ్డి, పిడి కుమారస్వామి, రమేష్, పి ఈ టి సాగర్ అభినందించారు.



జుక్కల్ మండలంలోని పడంపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మద్నూర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విట్టల్ గారి సోదరుడి కుమారుడి వివాహం వేడుకల్లో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే సార్ గారు హాజరై వధవరులను ఆశీర్వదించడం జరిగింది, ఈ వివాహ వేడుకల్లో జుక్కల్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ యశోద నీలు పటేల్, పాకలి విజయ్,బస్వరాజు పటేల్, విట్టుపటేల్,వసరే రమేష్,శ్రీను పటేల్,సురేష్,%వఱ% సర్పంచ్ గంగాధర్, యువ నాయకులు జుక్కల్ మండల బిఆర్ఎస్ పార్టీ యువ అధ్యక్షులు జి.భాను గౌడ్, కాంబ్లె కిరణ్ ,%౦న% రహీమ్ ఉన్నారు..

# యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా సీరబోయిన సాయి కుమార్ ఎన్నిక

కొత్తగూడ డిసెంబర్ 05(వుదయం ప్రతినిధి ): ములుగు నియోజకవర్గం కొత్తగుడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పొగుళ్లపల్లి గ్రామానికి చెందిన సిరబోయిన సాయి కుమార్148 ఓట్లతో నిన్న విడుదల అయిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఫలితాల అధారంగా కొత్తగూడ మండల అధ్యక్షులు గా విజయం సాధించారు.ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ కార్యకర్త పడ్డ కష్టాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తించింది అన్నారు నేటి నుంచి ఏదైతే బాధ్యత నా పైన ఉంటుందో సక్రమంగా పార్టీ విదేయుడుగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క అడుగుజాలో నడుస్తూ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కి రుణపడి ఉంటానని అన్నారు



# ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం

నారాయణఖేడ్, డిసెంబర్05(వుదయం ప్రతినిధి): ప్రభుత్వం ఆర్టీసీల మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని రీజినల్ మేనేజర్ ప్రభులత అన్నారు. ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా సంగారెడ్డి ఆర్టీసీ డిపో ఆవరణలో గురువారం సభ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రయాణికుల కోసం కొత్త బస్సులను తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డిపో మేనేజర్ ఉపేందర్ పాల్గొన్నారు.

# గోలేటి లో కంపనీ స్థాయి క్రికెట్ పోటీలు

## క్రీడా మైదానాన్ని పరిశీలించిన బెల్లంపల్లి ఏరియా జిఎం

బెల్లంపల్లి, డిసెంబరు05 (వుదయం ప్రతినిధి) 91వ వార్షిక క్రీడా పోటీలలో భాగంగా సింగరేణి కంపనీ స్థాయి క్రికెట్ పోటీలను గోలేటిలోని శ్రీ బీమన్న క్రీడా మైదానంలో నిర్వహిస్తుందన గురువారం జీఎం శ్రీనివాస్ మైదానం లో నిర్మిస్తున్న క్రికెట్ పిచ్ పనులను తనిఖీ చేశారు.
ఆరు రీజియన్ ల పరిధి క్రీడాకారుల కోసం ఏర్పాట్లు బాగుండాలని సివిల్ అధికారులను ఆదేశించారు. రాత్రి సమయంలో క్రీడాకారులు సాధన చేసేందుకు లైట్లు , సౌకర్యాలు కల్పించాలన్నారు.జీఎం వెంట ఎస్ ఓ టూ జీఎం కె రాజమల్లు , సివిల్ (ఎస్ఈ) మదీనా బాషా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి , సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# కోళ్ల వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి

లక్షెట్టిపేట డిసెంబర్ 5:( వుదయం ప్రతినిధి ):- మండలంలోని లక్ష్మీపూర్ స్టేజి సమీపంలో బుధవారం రాత్రి 10:00 గంటలకు కోళ్ళ వ్యాన్ ఢీకొని నంబాల గ్రామానికి చెందిన రాళ్లబండి సురేందర్ అనే 33 సంవత్సరాల వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని ఎస్సై సతీష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడు తన బైక్ పై మంచిర్యాలలో ఉండే తన అక్క వద్దకు వెళ్తుండగా ఎదురుగా మంచిర్యాల నుండి లక్షెట్టిపేట వైపు వస్తున్న కోళ్ళ వ్యాన్ ఢీ కొట్ట గా మెడపై రక్తపు గాయమై, చేతులు కాళ్లు విరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి పెళ్లి కాలేదు మృతుని తమ్ముడు సుదాకర్ పిర్యాదు మేరకు అదనపు ఎస్సై రామయ్య ప్రమాదానికి కారణమైన వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు



# దివ్యాంగుల సేవ విశ్వమానవసేవ

## ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ.





సంగెం డిసెంబర్05(వుదయం ప్రతినిధి): న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చర్మన్ కాకతీయ విశ్వవిద్యాలయంలో పాలక మండలి సభ్యురాలు డాక్టర్ అనిత రెడ్డి అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం వరంగల్ ఆటోనగర్ లోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల లో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, విశిష్ట అతిధులుగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సాయి కుమార్, కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ అంధుల సేవ విశ్వమానవ సేవ అని, వారు మనో నేత్రములతో చూడగలరని అన్నారు, వీరికి చట్ట పరిధిలో ఏ సహాయ సహకారాలు కావాలన్న న్యాయ సేవాధికార సంస్థలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అందివచ్చిన అవకాశాలు వినియోగించుకొని,

గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు. పిల్లలు చూపెట్టిన బ్రెయిలి లిపి లో వ్రాయడం, పాటలు పాడటం, మొబైల్ ఫోన్ అంధులు ఎలా వాడుతున్నారో స్వయంగా చూసి, తన మాటల్లో పిల్లలు సాధారణ పిల్లల కంటే ఎక్కువ నైపుణ్యం కలిగి వున్నారని అభినందించి, పాఠశాల యాజమాన్యాన్ని మరియు సిబ్బందిని కూడా అభినందించారు. ఈ సందర్భంగా అంధులకు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా బ్రెయిలీ పేపర్లు, స్నాక్స్ అందించారు. న్యాయమూర్తి తనవంతుగా 9,000 వేల రూపాయిలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి, సంస్థ నిర్వహకులు కళ్యాణి, మణి శంకర్, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

# క్రీడా ప్రతిభను వెలికి తీయాలనే ఆలోచనతో సీఎం కప్ : టి వి ఎల్ సత్యవాణి



వరంగల్ వెస్ట్ , డిసెంబర్ 05 (వుదయం విలేకరి) : గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయాలనే ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయాలనే ఆలోచనతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ మండల జిల్లా స్థాయి సీఎం కప్ 2024 పోటీలను విజయవంతంగా నిర్వహించ డం లో భాగంగా జిల్లా కలెక్టర్ సత్య శారద, ఆదేశానుసారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలు నందు నిర్వహించడం జరిగినది.గ్రామస్థాయి పోటీలను ఈనెల 7 ,8వ తేదీలలో నిర్వహించవలసిందని, మండల స్థాయి సీఎం కప్ పోటీలను 10,11,12 వరకు నిర్వహించడం జరుగుతుందని అలాగే జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలు 16 నుంచి 21 వరకు నిర్వహించడం జరుగుతుందని డి వై ఎస్ ఓ సత్యవాణి వివరించారు. అలాగే పోటీల నిర్వహణలో అవలంబించవలసిన నియమ నిబంధనలను మరియు పాటించవలసిన విధివిధానాలను తెలిపారు. విజయ కుమార్ ఎస్ ఓ 1 మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్నటువంటి ఇంత చక్కటి క్రీడా పోటీలలో విద్య శాఖ తరపున మన అందరి సహాయ సహకారాలను అందించాలని తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ జిల్లా కి ఎక్కువ పతకాలు లభించేలా కృషి చేయాలని తెలపడం జరిగింది ఇదే సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పరిచిన సీఎం కప్ ఆప్ గురించిన శిక్షణను శ్రీ రాజ్ కుమార్ ఈడీఎం, ఇవ్వడం జరిగింది., పిఈటి అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకన్న, సెక్రటరీ రఘువీర్గా, ఎస్ జి ఎఫ్ ఐ సెక్రెటరీ సారంగపాణి, పిఈటి వైస్ ప్రెసిడెంట్ పెద్దిరాజు, ఎస్ జి ఎఫ్ ఐ మాజీ సెక్రటరీలు పాక శ్రీనివాస్ బొబ్బిలి వెంకన్న, వ్యాయామ ఉపాధ్యాయులు, పిడి లు, డివైస్ ఓ కోచ్ లు అనిల్ కుమార్ కోకో, సుమన్ క్రికెట్ కోచ్, లింగమూర్తి జూడో కోచ్, కుమార్ జూడో కోచ్ ,రవికుమార్ కబడ్డీ ఇన్చార్జ్, మహేష్ రెజ్లింగ్ ఇంచార్జ్ , డివైఎస్ఓ సిబ్బంది మౌనిక అహమ్మద్ పాల్గొన్నారు

# నేలను సంరక్షించుకోవాలి వ్యవసాయ అధికారి కె సుస్మా



బెల్లంపల్లి, డిసెంబరు05 (వుదయం ప్రతినిధి) మానవాళికి ఆహారం అందించే నేలను సంరక్షించుకోవాలని తాండూరు మండల వ్యవసాయ అధికారి కె సుస్మా అన్నారు. డిసెంబరు05 ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భాన్ని కొత్తపల్లి రైతువేదికలలో మృత్తిక (నేల) సంరక్షణపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మానవాళికి ఆహారం అందించే నేలని సంరక్షించుకున్నట్లయితేనే భావితరాలకు ఆరోగ్యకరమైన ఉత్పత్తుల్ని అందించగలమన్నారు. ముఖ్యంగా రైతులు అధిక రసాయన ఎరువుల పురుగు మందుల వాడకం తగ్గించి పచ్చిరొట్ట ఎరువులు, పిల్లి పెసర, జీలుగ విత్తనాలు వేసి నేల సారవంతమై అధిక దిగుబడి వస్తుందని సూచించారు. వేసవి దుక్కులు వాలుకు అడ్డంగా దున్నడం వలన భూమి కోతను నివరించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ లు శంకర్, ధనలక్ష్మి, వేంకటేశం రైతులు పాల్గొన్నారు.

# యస్ వి హై స్కూల్ లో షి టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు






కోదాడ టౌన్ డిసెంబర్ 5(వుదయం) కోదాడ పట్టణంలోని స్థానిక ఎస్వి హైస్కూల్లో సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు షీ టీం కోదాడ వారు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం మహిళా ఆఫీసర్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థుల పట్ల సోదర భావంతో మెలగాలని, ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థినిలను దుర్భాషలాడవద్దని ఇలా చేసిన యెడల కేసుల పాలై కనీసం బెయిల్ కూడా రాదని భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు రాకుండా ఉంటాయని అని అన్నారు. అపరిచిత వ్యక్తులతో సెల్ఫోన్ లో ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్ లలో తమ ఫోటోలు చాటింగులు చేసి ఇబ్బందులకు గురికావద్దని తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముత్తినేని సైదేశ్వర రావు, ప్రిన్సిపల్ వల్లి పద్మ, షీ టీం ఏఎస్ఐ నాగేశ్వరరావు, యాకూబ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ లీడర్లను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.



బయ్యారం డిసెంబర్05(వుదయం ప్రతినిధి): బయ్యారం మండలానికి చెందిన ఇల్లందు నియోజకవర్గ,బయ్యారం మండల యూత్ కాంగ్రెస్ నాయకులను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఇల్లందు తన క్యాంపు కార్యాలయంలో గురువారం శాలువాలతో నూతనంగా ఎన్నికైన నాయకులను ఘనంగా సత్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకుపల్లి నరేందర్, కొత్తగూడెం జిల్లా యూత్ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి ,బయ్యారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మండా నాగరాజు లు సత్కరించిన వారిలో ఉన్నారు. అదే విధంగా నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కోరం కనకయ్యను, తమ గెలుపునకు సహకరించిన సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి లను శాలువాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ రాజ్యం కై ప్రతి నాయకుడు పాటుపడాలని,సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను,ప్రజల వద్దకు చేర్చాలని,ప్రజల సాధక బాధలలో వెన్నుతట్టి నిలవాలని నూతనంగా ఎన్నికైన నాయకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్,చెరుకుపల్లి నరసయ్య,గుంజ వీరస్వామి, వీరబోయిన సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా. డిసెంబర్05(వుదయం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లాలోని రాజేందర్ నగర్ ఈవీఎం గోడాన్స్‌ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికలసామాగ్రిని గదులను కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భాంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలనిసూచించారు. ఈ సందర్బంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం భద్రపరిచినగోడౌన్ ను వారి సమాక్షంలో సీల్ వేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహశీల్దార్, వేర్ హౌస్ఇంచార్జీ బొమ్మ రాములు, రాజవర్ధన్ రెడ్డి ఎలక్షన్ సుపరిటెండెంట్, కె. రఘుటెక్నికల్ మానేజర్ రంగారెడ్డి, సంబంధిత అధికారులు, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపి ఐ పార్టీల ప్రతినిథులు, తదితరులు పాల్గొన్నారు.

# మామనూరులో ఎన్ సి సి కెడెట్లకు ఫైరింగ్ లో శిక్షణ



వరంగల్, డిసెంబర్ 05(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ నగరంలోని 4వ తెలంగాణ ఎన్ సి సి వాయు విభాగం వరంగల్ వారెంట్ ఆఫీసర్ శర్మ, కర్పరల్ ఫణి ఆధ్వర్యంలో ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఖిలా వరంగల్, జెడ్ పి హెచ్ ఎస్ వర్ధన్నపేట్ కు చెందిన 45 మంది ఎన్ సి సి కెడెట్లకు గురువారం రోజున ఫైరింగ్ లో శిక్షణను మామునూరులోని ఎయిర్ ఫీల్డ్ లో ఇచ్చారు. థర్డ్ ఆఫీసర్ చింతం నాగరాజు, ఫస్ట్ ఆఫీసర్ మనుజేందర్ రెడ్డి, వెపన్ ట్రైనింగ్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు .22 రైఫిల్ తో ఫైరింగ్ చేసి ఉత్తమ ప్రతిభను కనబరిచారని వారన్నారు. అనంతరం మామునూరు సిఐ, సిబ్బందితో కలిసి శిక్షణ ప్రదేశాన్ని సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తి పెంపొందించుకొని ఉత్తమ పౌరులుగా ఎదిగి, దేశ రక్షణలో భాగస్వాములు కావడానికి సైన్యంలో చేరాలని పిలుపునిచ్చారు.

# 1లక్ష 50వేల రూపాయల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే

## సంజయ్ కుమార్



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ ( వుదయం ): పట్టణానికి చెందిన మతీన్ షరీఫ్ ఊపిరితిత్తుల సంబంధిత సమస్యతో భాదపడుతుండగా వార్డు నాయకులు ఆరోగ్య పరిస్థితి ని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా నిమ్స్ లో చికిత్స నిమిత్తం 1 లక్ష 50వేల రూపాయల ఎల్ ఓ సి ని సిఎం సహాయ నిధి ద్వారా షరీఫ్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ ఎస్సీ ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యులు దూమాల రాజ్ కుమార్, మోబిన్, మొయిన్, జమీల్ జమ్మూ,అజాం, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ని కలిసిన... ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..

## జూనియర్ కళాశాలలో అధ్యాపకులను నియమించాలని వినతిపత్రం అందజేత..

## స్వచ్చందంగా పని చేస్తున్న వారిని గెస్ట్ లెక్చరర్స్ గా కొనసాగించాలి..



వెంకటాపురం డిసెంబర్ 05 (వుదయం ప్రతినిది) త్వరలోనే అధ్యాపకులను నియమిస్తామని హామీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ ..కృష్ణ ఆదిత్య.. వెంకటాపురం డిసెంబర్ 05 (వుదయం ప్రతినిది) మండలం లోని నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బోధనా అధ్యాపకులు లేక మారుమూల ఏజెన్సీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. బోధనా ధ్యాపకులను నియమించాలని తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ని హైదరాబాద్ లోని తన కార్యాలయం లో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి మీడియా కు తెలిపారు. దేశానికీ స్వాతంత్రం వచ్చిన సుమారు 75 ఏళ్ల తర్వాత మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కానీ కళాశాలలో చదువుతున్న వందమంది విద్యార్థులకు బోధించే వారు లేక నష్ట పోతున్నట్లు ఆయన కృష్ణ ఆదిత్యకు వివరించారు. నిరక్ష్య రాస్యత అధికంగా ఉన్న మారుమూల ఏజెన్సీ ప్రాంతం లో పాఠశాల విద్యతో పాటు, కళాశాల విద్యను ను కూడా బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్యను కోరినట్లు తెలిపారు. జూనియర్ కళాశాలకు నూతన భవనం కూడా మంజూరు చేయాలని మెమో రాండం లో పేర్కొన్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాల యొక్క అదనపు గదుల్లో కళాశాల నడుపుతున్నారని అన్నారు. నాలుగు గ్రూప్ ల విద్యార్థులను ఒకే రూమ్ లో కూర్చో పెట్టడం తో విద్యార్థులకు ఇబ్బంది కలుగుతోందని అన్నారు. ఏజెన్సీ మండలాల్లో ఉన్న జూనియర్ కళాశాలలను బాగు చేయాలని, వసతులు కల్పించాలని వినతిపత్రం లో కోరినట్లు తెలియజేసారు. ఏజెన్సీ ప్రాంతం లోని పాఠశాల, కళాశాల విద్య పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కృష్ణ ఆదిత్యను కోరినట్లు వివరించారు. నూతన కళాశాల లో వందమంది విద్యార్థులు బోధించే అధ్యాపకులు లేక నష్ట పోతుంటే అర్హత, అనుభవం కలిగిన స్థానికులు స్వచ్ఛందంగా విద్యార్థులకు బోధించినట్లు కృష్ణ ఆదిత్య దృష్టికి తీసుకెళ్లారు . వారి సేవా భావాన్ని గుర్తించి వారినే కళాశాలలో అతిధి అధ్యాపకులుగా నియమిస్తే వారికి న్యాయం జరుగుతుందని కృష్ణ ఆదిత్య ని, ప్రాంతీయ సంయుక్త డైక్టర్(ఆర్ జె డి )జయ సుధ ని ప్రత్యేకంగా కోరినట్లు తెలియ పర్చారు. అధ్యాపకులు లేకుండా విద్యార్థులను అడ్మిషన్ చేసుకోవడం తో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వెంకటాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు త్వరలోనే బోధన బోధనేతర సిబ్బందిని నియమిస్తామని, నూతన భవనం కూడా మంజూరు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఇంటర్మిడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య హామీ ఇచ్చారు. ఏజెన్సీ మండలాల్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు అధ్యాపకుల కొరత లేకుండా చూస్తామన్నారు. వసతుల కల్పన కూడా జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంత కళాశాల విద్యను పటిష్టం చేసి బలోపేతం చేస్తామని తెలిపినట్లు నర్సింహా మూర్తి మీడియా కు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పులిశ ప్రేమ్ కుమార్, బాసని రమేష్, కోటేష్,పూనెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే సీఎం లక్ష్యం

ఆందోల్, డిసెంబర్05(వుదయం ప్రతినిధి): మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో మహిళా క్యాంటీన్ ను గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ పద్మజ రాణి పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో మంత్రి జన్మదిన వేడుకలు

సంగారెడ్డి, డిసెంబర్05(వుదయం ప్రతినిధి): : మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకలు కలెక్టరేట్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు మంత్రికి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు.

# ఆర్య వైశ్యులు అన్ని రంగాలలో రాణించినప్పుడే అభివృద్ధి సాధిస్తారు

**- రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యామ్ సుందర్**



అలంపూర్ డిసెంబర్ 5 (వుదయం ప్రతినిధి): ఆర్యవైశ్యులు విద్య, వైద్యం, వ్యాపార, రాజకీయ రంగాలలో రాణించినప్పుడే అభివృద్ధి సాధిస్తారని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్, శ్రీశైలం సత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యామసుందర్ పేర్కొన్నారు. గురువారం అయిజ పట్టణం లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వైశ్యులు సంఘటితంగా ఉంటూ, సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండాలని ఆయన సూచించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఓబయ్య శెట్టి తన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య పట్టణ యువజన సంఘం, మహిళ విభాగ సంఘం ప్రమాణస్వీకారం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మేడిశెట్టి బాలస్వామి, గద్వాల పట్టణ అధ్యక్షుడు బిలకంటి రాము, నాయకులు బచ్చు నాగరాజు, మెతుకు భరత్ శెట్టి, బాబేష్ శెట్టి, వీరేష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దివ్యంగుల దినోత్సవం.



ధర్మసాగర్ 2024 గురువారం 05 (వుదయం ప్రతినిధి): ధర్మసాగర్ మండలం సమగ్ర శిక్ష అభియాన్ ,ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలు వారి తల్లిదండ్రులకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో మండల స్థాయి అవగాహన సదస్సు మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ అధ్యక్షతన నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్ మాట్లాడుతూ , దివ్యాంగుల పిల్లల్లో అద్భుతమైన శక్తి ,సంకల్పం, ధైర్యం ఉంటుంది, వారు తమ రోజువారి జీవితంలో వచ్చే అడ్డంకులను అధిగమించి, అంది వచ్చే ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని, అందుకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు వారికి చేయూతనివ్వాలని, దివ్యాంగుల సాధికారత కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని దివ్యాంగ విద్యార్థులు ఆసరాగా తీసుకొని ప్రగతి పదంలో ముందుకెళ్లాలని అన్నారు .జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి, ధర్మసాగర్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ ,అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చేసిన దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సరస్వతి, శ్రీనివాస్ ,పద్మలు సమన్వయం చేయగా సిఆర్పిలు పద్మా ,రణుప ,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షులుగా చేడుపాక సందీప్



రాయపర్తి డిసెంబర్ 5 : తెలంగాణ రాష్ట్రం లోని బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఏకమై బిసి రాజ్యాధికారం వైపు అడుగులు వేసి విధంగా తీన్మార్ మల్లన్న టీం పని చేస్తుందని తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ గాడి పెల్లి యాకన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో రాయపర్తి మండలం శివరాంపురం గ్రామానికి చెందిన మండల అధ్యక్షులుగా చెడుపాక సందీప్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చెడుపాక సందీప్ మాట్లాడుతూ నా పైన నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను ఒక తాటిపైకి తీసుకువచ్చి బీసీ రాజ్యాధికార దిశకు పనిచేస్తానని నా నియామకాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు, రాష్ట్ర అధ్యక్షులు రజని కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘు భావన ,జనగాం జిల్లా కన్వీనర్ కు, కోకన్వీనర్ కు, నాయకులకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల సమస్యలను పరిష్కరించాలి

లింగాలబీడిసెంబర్ 5బీఉదయం ప్రతినిధిబీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న కూడా అవును రైతులు రైతు భరోసా తదితర వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విలమవుతుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ నాయక్ గురువారం ప్రెస్ నోట్లో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు కౌలు రైతులకు ఐదు భరోసా ఇచ్చి అప్పుల ఊబిలోకి వెళ్లకుండా ఆదుకుంటామని ఎన్నో హామీలు ఇవ్వడం జరిగిందని ఆయన ఆరోపించారు.
ప్రస్తుతం అధికారంలోకి ఉన్నప్పుడు కూడా వారికి రైతు భరోసా కల్పించకపోవడంతో వడ్డీ వ్యాపారులతో అప్పులు చేసి తమ వ్యవసాయ పొలాలు విత్తనాలను విత్తుకోవడం జరిగిందని అన్నారు.

ఈ వర్షాకాలంలో వర్షాలు సరిగా పడకపోవడంతో గాను అకాల వర్షాలు పడడంతో తీవ్రంగా పంటలు దిగుబడి తగ్గిపోవడంతో పంటలకు పెట్టుబడి పెట్టింది కూడా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి రైతు భరోసా ఇచ్చి వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

# జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్



మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండలంలోని ధారారం గ్రామానికి చెందిన అచ్చంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ పదోన్నతి పొందుతూ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఆన్లైన్ ద్వారా యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఓటింగ్ నిర్వహించారు. యువతకు ప్రేరణ కలిగిస్తూ క్షేత్రస్థాయిలో యూత్ కాంగ్రెస్ పటిష్టపరిచి కాంగ్రెస్ పార్టీలో యువతను భాగస్వామ్యం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచిన డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ కృషిని గుర్తిస్తూ ఆన్లైన్ ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ ఆశీస్సులతో రాష్ట్ర జాతీయ స్థాయిలో తన గుర్తింపు లభించిందని, అన్నివేళలా అండగా నిలిచిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు ఎప్పటికి రుణపడి ఉంటాను. ఈ ఎన్నికల సహకరించిన డాక్టర్ వంశీకృష్ణకు యూత్ కాంగ్రెస్ నాయకులకు, జిల్లా కాంగ్రెస్ శ్రేణులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు

# నిర్మల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అజ్మత్ ఖాన్



ఖానాపూర్,డిసెంబర్ 5(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలం కు చెందిన ఎం.డి అజ్మత్ ఖాన్ యూత్ కాంగ్రెస్ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. యూత్ కాంగ్రెస్ లోని పలు విభాగాలకు ఇటీవల ఆన్లైన్లో నిర్వహించిన ఎన్నికల ఫలితాలు బుధవారం సాయంత్రం వెలుపడ్డాయి.కాగా ఇందులో అజ్మత్ ఖాన్ నిర్మల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కి పోటీలో ఉండగా బుధవారం సాయంత్రం వెల్లడించిన ఫలితాలలో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని అలాగే నన్ను గెలిపించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటానన్నారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంబులెన్స్ ఏర్పాటు చేయాలని వినతి



నిర్మల్ జిల్లా తానూర్ మండలం డిసెంబర్ 05 వుదయం విలేఖరి మండల కేంద్రంలో కాంగ్రెస్ సైడ్ ఏర్పాటు చేయాలని మండలం లోని ఝరి బి గ్రామ పంచాయితీ ప్రజలు. మండలంలోని ప్రజలు తాసిల్దార్ గారికి కోరారు. ఈ మేరకు వారు గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ లింగమూర్తికి వినీతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో. ఉమ్రి కే మాజీ సర్పంచ్. మారుతి పటేల్ ఝరి బి గ్రామ మాజీ ఉప సర్పంచ్ గైక్వాడ్ సాయినాథ్ ఝరి, శ్రీనివాస్ , మల్లేష్ తది తరులు పాల్గొన్నారు

# కాసిపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా గెలుపొందిన కనుకుల రాకేష్



కాసిపేట డిసెంబర్ 5 (వుదయం విలేకరి): గత నెలలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు నిన్న వెలువడగా ఇందులో కాసిపేట మండల అధ్యక్షునిగా కనుకుల రాకేష్ భారీ మెజారిటీతో గెలుపొందారు ఈ సందర్భంగా కనుకుల రాకేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ కి మంచి పేరు తీసుకొచ్చే విధంగా నడుచుకుంటానని అలాగే ఎన్నికల సమయంలో ఎంతగానో సహకరించిన యువతీ యువకులకు మిత్రులకు శ్రేయోబిలాషులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఇంత మంచి అవకాశాన్ని కల్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖమ్మ కి ప్రియతమ నాయకులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కి ,మండల అధ్యక్షులు వేముల కృష్ణ కి ధన్యవాదాలు తెలిపారు



సంగారెడ్డి జిల్లా 5 డిసెంబర్ . వుదయం దినపత్రిక జహీరాబాద్ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య,శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారి జన్మదినం సందర్భంగా సంగారెడ్డిలోని మంత్రి నివాసంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్,సిద్ధం ఉజ్వల్ రెడ్డి మంత్రి రాజనర్సింహ నో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# గెస్ట్ లెక్చరర్ కొరకు దరఖాస్తు

అలంపూర్ డిసెంబర్ 5 (వుదయం ప్రతినిధి): అయిజ పట్టణంలోని కెజిబివి కళాశాల యందు పిజిసిఆర్టి నర్సింగ్ పోస్ట్ ఖాళీగా ఉన్నదని ప్రిన్సిపాల్ చెన్నబసమ్మ తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 2024-25 కు అతిథి అధ్యాపక మహిళా అభ్యర్థిని తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ పోస్టుకు బి.ఎస్సి నర్సింగ్ పూర్తిచేసిన మహిళలు మాత్రమే అర్హులు. కావున ఆసక్తి ఉన్న మహిళా అభ్యర్థులు కెజిబివి కళాశాలలో రెండు సెట్లు బయోడేటా ఇవ్వవలెనని తెలిపారు. దరఖాస్తుకు చివరి తేదీ 7 డిసెంబర్. మిగతా వివరాలకై చరవాణీ 9640476494 ను సంప్రదించగలరు.

# ప్రభుత్వ ఆసుపత్రికి కష్టాలో వచ్చాయి డెంటిస్టు డాక్టర్లు ఉన్న వైద్యం మాత్రం నీల్...

**- కలెక్టర్, పిఓ రాత్రిపూట డాక్టరు ఉండాలని ఆదేశాలు జారి...**
**- అందుబాటులో ఉండని డాక్టర్లు.**



డిసెంబర్:5/12/2024 (వుదయం పినపాక నియోజకవర్గం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఎంతో పేరు ఉన్నటువంటి బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు నామమాత్రంగా సాగుతున్నాయి. ఆసుపత్రి వర్గాలు అనేక విమర్శలు ఆరోపణలు ఎదుర్కొంటున్న పరిస్థితి. గతంలో ఐటిసి రోటరీ క్లబ్ వారు అందజేసిన సామాగ్రి బూర్గంపాడు ఆసుపత్రిలో వసతులు లేని కారణంగా మణుగూరు కి పంపించినట్లు అధికారికంగా డాక్టర్లు చెబుతున్నారు. ముగ్గురు డెంటల్ డాక్టర్లు ఉన్న పంటి రోగంతో వచ్చే రోగులకు వైద్య సేవలు నామ మాత్రమే ప్రస్తుతం అందుతున్నాయి అందుకు కారణం అక్కడ ఎటువంటి సామాగ్రి లేకపోవడంతో ఈ యొక్క పరిస్థితి కొనసాగుతోంది. అంతేకాకుండా ఇటీవల ఔట్సోర్సింగ్ భర్తీలలో కూడా జరిగాయని విమర్శలు వినిపిస్తూ ఉన్నాయి. కానీ ఔట్సోర్సింగ్ భర్తీలో మా పాత్ర ఉండదని వైద్య విభాగం తెలియజేస్తుంది. ఇక్కడ ప్రస్తుతానికి మేజర్ వైద్య సేవలు ఏమీ జరగలేదు నామమాత్రపు వైద్య సేవలు మాత్రమే అందుతున్నాయి భవనం మొత్తం పూర్తిస్థాయిలో దెబ్బతిని పెచ్చులు ఉడుతూ ఇబ్బందులు పడుతున్నట్లు డాక్టర్లు వెల్లడిస్తున్నారు. 2.7 కోట్ల రూపాయల నిధులు మంజూరి అయినట్లు కొత్త హాస్పిటల్ నిర్మాణం త్వరలోనే జరిగితే పూర్తిస్థాయిలో రోగులకు వైద్య సేవలు అందిస్తామని బూర్గంపాడు డాక్టర్ ముఖ్యంగా తెలియజేస్తున్నారు. 2.7 కోట్లు నిధులు నూతన ఆసుపత్రి భవనానికి ప్రభుత్వం మంజూరు చేసినట్లు త్వరలోనే భవనం నిర్మాణం జరిగే అవకాశాలు ఉన్నాయని ఆసుపత్రి వర్గాలు చెబుతున్నారు. రాత్రి పూటఅందుబాటులో డాక్టర్లు.. రోటరీ క్లబ్బు లో ప్రాజెక్ట్ ఆఫీసర్ కలెక్టర్ గతంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రాత్రి సమయంలో తప్పనిసరిగా డాక్టర్లు ఉండాలని ఆదేశాలు జారీ చేశారు కానీ సాయంత్రం 6 గంటల వరకే డాక్టర్లు ఉంటున్నట్లుగా ఆసుపత్రి లో డ్యూటీ డాక్టర్ తెలియజేస్తున్నారు. అందుకు కారణం ఇక్కడ వసతులు లేరు కారణంగా రాత్రిపూట ఉండలేని పరిస్థితిని తెలుపుతున్నారు. మూడు గంటల తర్వాత డాక్టర్లు ఉండడమే విమర్శలు కూడా ఉన్నాయి. పబ్లిక్ టాయిలెట్స్ ఉన్న అవి తమకు అనుకూలంగా లేవని బిల్డింగ్ మొత్తం కూడా పాత బడి పేచ్చులు కరెంటు సదుపాయం లేని పరిస్థితులు ఉన్నాయని అందువల్లే పూర్తిస్థాయిలో సేవలు రోగులకు అందజేయలేకపోతున్నామని సంబంధిత డాక్టర్లు సిబ్బంది తెలియజేస్తున్నారు.

# బూటకు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

**- బిజెపి ఛార్జ్ షీట్ ఆవిష్కరణ**
**- బిజెపి మండల అధ్యక్షులు నూనె అనిల్**



రాయపర్తి డిసెంబర్ 5( వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సకుటుంబ సపరివార నిరంకుశ కులతత్వ పాలనలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని బిజెపి రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో పై బిజెపి విడుదల చేసిన ఛార్జ్ షీట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడిన ప్రతి అంశం వారి వ్యక్తిగత లాభపేక్ష తప్పితే అభివృద్ధి పట్ల నిబద్ధత శూన్యం అన్నారు. ఇచ్చిన హామీలు చెన్నూర్ రిజర్వాయర్ నిర్మాణం, నూతన రేషన్ కార్డుల పెన్షన్ ల మంజూరి ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం తాగునీరు సదుపాయం కల్పన వంటి భూటకపు హామీలతో పాటు రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలలోని అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తానని మోసం చేయడం జరిగింది. నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు, గ్రామీణాభివృద్ధికి ప్రతి గ్రామపంచాయతీ ఏటా 25 లక్షల కేటాయింపు, మినీ టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు వంటి అంశాలతో అధికారం లోకి వచ్చి నేటివరకు ఎలాంటి పనులకు ప్రతిపాదనలు పంపకపోవడం శోచనీయమని అన్నారు. ప్రశ్నించిన వారిని కేసులు పెట్టడం పరిపాటిగా మారిందని అన్నారు ఛార్జ్ షీట్ -1 తరువాత స్థానిక సమస్యలపై ఇదే ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన గందుల శ్రావణ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్ బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ సీనియర్ నాయకులు అబ్బోజు బ్రహ్మం శక్తి కేంద్ర ఇంచార్జ్ నిమ్మల అనిల్ మునావత్ బద్రు బూత్ అధ్యక్షులు మందపురి రాజశేఖర్ గోరంట్ల ప్రభాకర్ సోడియ సురేష్ జక్కుల సందీప్ రసాల రాకేష్ నేతావత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ విద్యను సద్వినియోగం చేసుకోండి.



హనుమకొండ, డిసెంబర్ 05(వుదయం జిల్లా ప్రతినిధి) : చదువు మధ్యలో మానేసిన వారు ఓపెన్ స్కూల్ విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ అనగోని సదానందం గౌడ్ తెలిపారు. గురువారం రోజున రఘునాథపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ప్రవేశాలకు సంబంధించిన గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సదానందం గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఓపెన్ పదో తరగతి ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రత్యేక ప్రవేశాలకు ఈనెల 11 వరకు గడువు పొడగించిందని తెలిపారు. రెగ్యులర్ కోర్సులకు సమానంగా ఈ ధ్రువపత్రాలు ప్రభుత్వ ఉద్యోగాలకు సమాన అవకాశ ఉంటుందని తెలిపారు. గతంలో ఓపెన్ స్కూల్ ద్వారా చదివినవారు ఎంతోమంది ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు. ప్రవేశ ఫీజును మీసేవ ఆన్లైన్ కేంద్రాల మాత్రమే చెల్లించాలని సూచించారు. పూర్తి వివరాలకు 93460 20003 కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కీర్తి రమేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



కాసిపేట డిసెంబర్ 5 (వుదయం విలేకరి): మండల కేంద్రంలోని కాసిపేట ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఎం వెంకటేశ్వర స్వామి అధ్యక్షతన వహించగా కాసిపేట కాంప్లెక్స్ హెచ్ఎం సాంబమూర్తి జిల్లా జిల్లా విద్యాధికారి కార్యాలయం నుండి సెక్టోలర్ ఆఫీసర్ చౌదరి సెక్టోలర్ ఆఫీసర్ సత్యనారాయణమూర్తి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు బి. ఉష పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సెక్టోలర్ ఆఫీసర్ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ పిల్లలను చులకనగా చూడవద్దని వారికి మంచి భవిష్యత్తును మనమే తీర్చిదిద్దాలని పిల్లల తల్లిదండ్రులకు వివరించారు సెక్టోలర్ ఆఫీసర్ చౌదరి మాట్లాడుతూ పిల్లల పేర్లను పాఠశాలలో నమోదు చేసి వాళ్లకు అవసరమైన పరికరాలను ఆర్టిఫిషియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఏ ఎల్ ఐ ఎం సి ఓ) ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో టి. శ్రీలత సిసిఓ రాంబాబు ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ కుమారస్వామి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు





# బిజినెస్



## పీఎల్ఐ స్కీమ్ సూపర్ సక్సెస్.. ఉద్యోగాల కల్పనలో రికార్డు



భారతదేశంలో తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్రం కీలక చర్యలు తీసుకుంటుంది. సాధారణంగా భారతదేశం జనాభా ప్రపంచ దేశాలతో పోలిస్తే ఎక్కువగా ఉంటుంది. ఇంత స్థాయిలో ఉన్న జనాభాకు ఉద్యోగ కల్పనకు తయారీ రంగం కీలకం అని భావించి కేంద్ర ప్రభుత్వం పీఎల్ఐ స్కీమ్ ద్వారా తయారీదారులకు ప్రత్యేక రాయితీలను కల్పిస్తున్నారు. ఈ చర్యలు భారతదేశంలో ఉద్యోగ కల్పనలో రికార్డు సృష్టించింది. ఈ నేపథ్యంలో పీఎల్ఐ స్కీమ్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి-అనుసంధాన ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం దేశంలో ఉద్యోగ కల్పనలో నయా రికార్డును సృష్టించింది. జూన్ 2024 వరకు మొత్తం 5.84 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించిందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. వచ్చే ఐదేళ్లలో లేదా అంతటా సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్న మొత్తం 16.2 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాల్లో 36 శాతంగా ఉంది. ఇటీవల ఓ ఆర్‌టీఐ అప్లికేషన్‌కు సమాధానంగా వివిధ మంత్రిత్వ శాఖల నుంచి ఇంచుమించు 14 రంగాల్లో ఉద్యోగాల కల్పనలో పీఎల్ఐ కీలక పాత్ర పోషించింది. మొబైల్ ఫోన్లు, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మాస్యూటికల్స్ వంటి రంగాల్లో పీఎల్ఐ స్కీమ్ ద్వారా యువత భారీగా ఉద్యోగా పొందారు. ఈ మూడు రంగాల్లో సృష్టించిన మొత్తం ఉద్యోగాలలో 75 శాతానికి పైగా ఉందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. 2026-27 నాటికి 2.5 లక్షల ఉద్యోగాలను సృష్టించేందుకు ఉద్దేశించిన ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబంధించిన పీఎల్ఐ పథకం జూన్ 2024 నాటికి ఇప్పటికే 2.45 లక్షల ఉద్యోగాలను సృష్టించింది. పీఎల్ఐ స్కీమ్ ఏప్రిల్ 2020లో ప్రకటించారు. దేశీయ తయారీని పెంచడంతో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం లక్ష్యంగా భారత ప్రభుత్వ ఈ స్కీమ్‌ను లాంచ్ చేసింది. పీఎల్ఐ స్కీమ్ నిర్దిష్ట ఉత్పత్తి, పెట్టుబడి లక్ష్యాలను చేరుకునే అర్హత కలిగిన కంపెనీలకు ఆర్థిక ప్రోత్సాహకాలను అందిస్తుంది.

## పరుగులు పెడుతున్న ఈపీఎఫ్ఓ కార్పస్.. ఐదేళ్లలో రెట్టింపుకంటే ఎక్కువ




ఇటీవల లోక్ సభలో ఈపీఎఫ్ వో కార్పస్ గురించి వివరించారు. 2024 మార్చి 31 నాటికి రూ.24.75 లక్షల కోట్లకు చేరిందని వెల్లడించారు. ఈ మొత్తం 2019-20లో కేవలం రూ.11.1 లక్షల కోట్లుగా ఉంది. గత ఐదేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగి రికార్డు నెలకొల్పింది. ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం తెలియజేసిన పెట్టుబడి నమూనాకు అనుగుణంగా ఈపీఎఫ్ వో వివిధ మార్గాలలో డబ్బులను ఇన్వెస్ట్ చేస్తుంది. వాటిలో డెట్ సెక్యూరిటీలు, ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ లు ఉంటాయి. 2015 మార్చి 31వ తేదీన సెంట్రల్ బోర్డు ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ), ఈపీఎఫ్ సమావేశం జరిగింది. దానిలో ఆమోదించిన ప్రకారం అదే ఏడాది నుంచి సెంట్రల్ ఎక్స్ఛేంజ్ ఫండ్ లలో ఈపీఎఫ్ వో పెట్టుబడులు మొదలయ్యాయి. ఈపీఎఫ్ వో క్రమం తప్పకుండా ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతోంది. బీఎస్ ఈ, ఎన్ ఎస్ఈ సూచనలను తీసుకుంటుంది. ముఖ్యంగా ఎక్స్ఛేంజ్ ట్రేడింగ్ ఫండ్స్ (ఈటీఎఫ్)ల ద్వారా డబ్బులను ఇన్వెస్ట్ చేస్తుంది. అలాగే భారత ప్రభుత్వ వాటాల ఉప సంహరణ కోసం ప్రత్యేకంగా నిర్మించిన ఈటీఎఫ్ లలో కూడా పెట్టుబడులు పెడుతుంది. లోక్ సభలో మంత్రి తెలిపిన వివరాల ప్రకారం 2024-25 (అక్టోబర్ 2024 వరకూ) ఈపీఎఫ్ వో రూ.34,207 కోట్లను ఈటీఎఫ్ లలో ఇన్వెస్ట్ చేసింది. కార్మిక, ఉపాధి మంత్రి మన్సుఖ్ మాండవియా అధ్యక్షతన నవంబర్ 30వ తేదీన ఈపీఎఫ్ వో సెంట్రల్ బోర్డు ట్రస్టీల సమావేశం జరిగింది.

ప్రతి ఒక్కరూ ఉద్యోగ విరమణ అనంతరం ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జీవితం గడపాలని కోరుకుంటారు. దీనికోసం అనేక ప్రణాళికలు వేసుకుంటారు. వీరిలో ఉద్యోగులు, వివిధ సంస్థల్లో పనిచేసే కార్మికులకు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) అనే పథకం అమలువుతుంది. ప్రతి నెలా వారికి వచ్చే జీతంలో కొంత భాగం దీనిలో జమచేస్తారు. యజమాని కూడా అదే మొత్తం ఆ ఉద్యోగి, కార్మికుడి ఖాతాలో వేస్తారు. ఉద్యోగ విరమణ సమయానికి అది పెద్ద మొత్తంగా మారి ఆదుకుంటుంది. ఈపీఎఫ్ పథకాన్ని ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ వో) నిర్వహిస్తుంది. కాగా.. ఈపీఎఫ్ వో పెట్టుబడి కార్పస్ గత ఐదేళ్లలో రెట్టింపు అయ్యింది. దాదాపు రూ.24.75 లక్షల కోట్లకు చేరుకుంది. కేంద్ర కార్మిక మరియు ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే

## వచ్చే ఏడాది భారత పారాసెటమాల్



వచ్చే ఏడాది మేడ్ ఇన్ ఇండియా పారాసెటమాల్ అందుబాటులోకి రానుందని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండిస్ట్రియల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్ కలైసెల్వి తెలిపారు. దీంతో చైనా లాంటి పారిశ్రామిక ఆవిష్కరణలపై ఆధారపడటం తగ్గనుందన్నారు. సిఎస్ఐఆర్ తొలి మహిళ డైరెక్టర్ జనరల్ అయినా కలైసెల్వి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. భారతదేశ పారిశ్రామిక ఆవిష్కరణలను పెంచడానికి తమ పరిశోధనా సంస్థ చేస్తున్న ప్రయత్నాల గురించి వెల్లడించారు. గడిచిన మూడు, నాలుగేళ్లలో ఎన్నో ఆవిష్కరణలు చేశామన్నారు. తాము స్వదేశీ హైడ్రోజన్ సిలిండర్ టైప్-4 పారాసెటమాల్‌ను అభివృద్ధి చేశామన్నారు. ఇతర ఆవిష్కరణలలో హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ, హన్సా-3 టూ-సీటర్ లైట్ ట్రైనర్ ఎయిర్‌క్రాఫ్ట్ వంటి ఏరోస్పేస్ టెక్నాలజీ, సివిడి ఫార్మింగ్ టెక్నాలజీ, రోడ్డు నిర్మాణంలో స్టీల్ స్లడ్జ్ నిర్వహణ తదితర వినూత్న కల్పనలు చేపట్టామన్నారు. "భారత్ ఇప్పటి వరకు వివిధ దేశాల నుంచి పారాసిటమాల్ పదార్థాలను దిగుమతి చేసుకుంటుంది. వచ్చే ఏడాది నాటికి భారతదేశం తన స్వంత పారాసెటమాల్‌ను తయారు చేయనుంది. సిఎస్ఐఆర్ ప్రభావవంతమైన, చౌకైనా కొత్త సాంకేతికతతో దీన్ని ఆవిష్కరిస్తుంది. భారత్‌ను ఔషధ రంగంలో మరింత స్వావలంబనగా మార్చడానికి సిఎస్ఐఆర్ టెక్నాలజీతో కర్నాటకకు చెందిన సత్య దీప్త ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ దేశీయ నూతన పారాసెటమాల్, ఇతర టాబ్లెట్లను తయారు చేయనుంది." అని కలైసెల్వి తెలిపారు. పరిశ్రమల తలుపు తట్టడం నుండి పరిశ్రమలే తమ అవసరాలు, ఆవిష్కరణల కోసం సిఎస్ఐఆర్‌ను ఆశ్రయించేలా తమ విధానం మారిందన్నారు. ప్రపంచ సరఫరా చెయిన్‌లో తమ ఉత్పత్తి వ్యవస్థలను మార్చడానికి ఎనిమిది భిన్న ప్రాంతాలను గుర్తించామన్నారు. పరిశ్రమల అవసరాలు,

ఉత్పత్తి నమూనాలు, సంస్కృతి, శైలి, యంత్రాంగాన్ని అర్థం చేసుకోవడానికి సిఎస్ఐఆర్ బృందాలు క్రమం తప్పకుండా పరిశ్రమలకు అందుబాటులో ఉంటూ సాయం చేస్తున్నాయన్నారు.



## లక్ష డాలర్లు దాటిన బిట్‌కాయిన్ విలువ

బిట్‌కాయిన్ మొదటిసారి $ 100,000 పైన చేరుకుంది. అమెరికా కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నిక కావడం వల్ల బిట్ కాయిన్ బలం పుంజుకుంది. సరిగ్గా ఇదే సమయంలో 'క్రిప్టో' ప్రపంచంలో బిట్‌కాయిన్ రూల్ చేస్తోంది..! క్రిప్టో కరెన్సీలో రారాజుగా వెలుగొందుతున్న బిట్‌కాయిన్ విలువ తాజాగా లక్ష డాలర్ల స్థాయిని దాటి రికార్డు సృష్టించింది. క్రిప్టో ప్రపంచంలో 'ది రూలర్'గా ఎవరికీ అందనంత ఎత్తుకు చేరుకుంది. క్రిప్టో కరెన్సీకి పూర్తి మద్దతు ప్రకటించిన డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకోక ముందే ఇంత భారీగా పెరుగుదల నమోదు చేసుకున్న బిట్ కాయిన్, జనవరిలో ఆయన అధ్యక్ష బాధ్యతలు చేపట్టే సమయానికి 1.25 లక్షల డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది జూలై చివర్లో, డొనాల్డ్ ట్రంప్ నాష్‌విల్లే బిట్‌కాయిన్ కాన్ఫరెన్స్‌కు చేరుకున్నప్పుడు ప్రపంచానికి ఓ సందేశం ఇచ్చారు. తాను అధికారంలోకి రాగానే అమెరికాను ప్రపంచానికి క్రిప్టో రాజధానిగా మారుస్తానని చెప్పారు. ఆ ఒక్క రోజే బిట్‌కాయిన్ ధరలో 4 శాతం కంటే ఎక్కువ పెరిగి ధర 67 వేల డాలర్లకు చేరుకుంది. నవంబర్ మొదటి వారంలో అమెరికన్ ఎన్నికల ఫలితాలు వస్తున్నప్పుడు, బిట్‌కాయిన్ ధర 67 నుండి 68 వేల డాలర్ల మధ్య ఉంది. అయితే ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ ధర ఇంత త్వరగా లక్ష డాలర్లు దాటుతుందని నాష్‌విల్లే సదస్సులోగానీ, అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన తర్వాత గానీ ఊహించలేదు. నవంబర్ 5 నుండి బిట్‌కాయిన్ ధర 50 శాతానికి పైగా పెరిగింది. ఏడాది క్రితం నాటి ధరతో పోల్చితే.. బిట్‌కాయిన్‌లో ఇన్వెస్ట్ చేసినవారు 145 శాతానికి పైగా సంపాదించారు. Coinmarket డేటా ప్రకారం Bitcoin ధర 7 శాతం కంటే ఎక్కువ పెరుగుదలతో $102,656.65 వద్ద ప్రస్తుతం ట్రేడవుతోంది.

## ప్రతి సంవత్సరం టిక్కెట్లపై రైల్వే ఎంత సబ్సిడీ ఇస్తుందో తెలుసా



ప్రతి టికెట్‌పై 46 శాతం రాయితీతో భారతీయ రైల్వే అన్ని వర్గాల ప్రయాణికులకు ప్రతి సంవత్సరం రూ. 56,993 కోట్ల మొత్తం సబ్సిడీని ఇస్తుందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. భారతీయ రైల్వేలు ప్రతి సంవత్సరం అన్ని వర్గాల ప్రయాణికులకు మొత్తం రూ.56,993 కోట్ల సబ్సిడీని అందజేస్తున్నాయి. ఈ మేరకు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పార్లమెంట్‌లో ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రతి టికెట్‌పై రైల్వే దాదాపు 46 శాతం రాయితీ ఇస్తోందని తెలిపారు. రైల్వే టిక్కెట్లలో తగ్గింపుకు సంబంధించిన ప్రశ్నకు సమాధానంగా, అశ్విని వైష్ణవ్ సభలో మాట్లాడుతూ, భారతీయ రైల్వే ప్రతి సంవత్సరం అన్ని వర్గాల ప్రయాణీకులకు మొత్తం రూ. 56,993 కోట్ల సబ్సిడీని ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో ప్రతి టికెట్‌పై 46 శాతం తగ్గింపు ఇస్తారు. లోక్‌సభలో ఆయన సమాధానం ఇస్తూ.. టికెట్ ధర రూ. 100 అయితే రైల్వే శాఖ మాత్రం రూ.54 మాత్రమే వసూలు చేస్తుందన్నారు. అంటే ప్రయాణీకుడికి 46 శాతం తగ్గింపు లభిస్తుందని స్పష్టం చేశారు. వేగవంతమైన రైలు సేవలకు సంబంధించిన మరో ప్రశ్నకు అశ్విని వైష్ణవ్ స్పందిస్తూ, రైల్వే ఇప్పటికే భుజ్ - అహ్మదాబాద్ మధ్య నమో భారత్ ర్యాపిడ్ రైల్ సేవను ప్రారంభించిందని,దాని మెరుగైన సేవ కారణంగా ప్రయాణీకులలో సంతృప్తి వ్యక్తమవుతోందన్నారు. నమో భారత్ ర్యాపిడ్ రైలు భుజ్ - అహ్మదాబాద్ మధ్య 359 కిలోమీటర్ల దూరాన్ని 5 గంటల 45 నిమిషాల్లో అధిగమించడం ద్వారా ఇంటర్‌సిటీ కనెక్టివిటీని మెరుగుపరిచిందని రైల్వే మంత్రి తెలిపారు.నేటి అధునిక యుగంలో భారతీయ రైల్వే ఎలాంటి జాప్యం లేకుండా మెరుగైన సేవలు అందించడంతోపాటు ప్రజలకు మంచి సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నిస్తోందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

## ఫీచర్స్‌తో టాప్ రేపుతున్న స్మార్ట్ ఫోన్లు..




ప్రస్తుతం ప్రపంచంలో స్మార్ట్ ఫోన్స్ హవా నడుస్తుంది. ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉండాల్సి పరిస్థితి నెలకొంది. దీంతో ప్రతి నెలా సరికొత్త కొత్త ఫోన్‌లు లాంచ్ అవుతున్నాయి. అయితే భారతదేశంలో మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో బడ్జెట్ ఫ్రెండ్లీ స్మార్ట్ ఫోన్లను ఇష్టపడుతున్నారు. కాబట్టి ప్రస్తుం రూ. 20 వేల ధర పరిధిలో అందుబాటులో ఉన్న బడ్జెట్ ఫ్రెండ్లీ ఫోన్లపై ఓ లుక్కేద్దాం. ఐక్యూ జెడ్-9 స్మార్ట్ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7200 ఆక్టా-కోర్ ప్రాసెసర్‌తో ఆధారంగా పని చేస్తుంది. ఈ ఫోన్ 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 6.67 అంగుళాల ఎమోఎల్‌ఈడీ డిస్‌ప్లేతో ఆకర్షిస్తుంది. బ్యాక్ కెమెరా విషయానికి వస్తే 2 ఎంపీ సెకండరీ సెన్సార్‌తో జత చేసిన 50ఎంపీ ప్రైమరీ సెన్సార్ ఉంటుంది. అలాగే 16 ఎంపీ సెల్ఫీ కెమెరా ఉంది. 8 జీబీ ం 128 జీబీ వేరయంట్‌లో వచ్చే ఈ ఫోన్ 5000 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే 44 వాట్స్ ఫాస్ట్ చార్జింగ్‌కు మద్దతునిస్తుంది. ఈ ఫోన్ ధర రూ.19,998గా ఉంది. ఐక్యూ జెడ్-9 స్మార్ట్ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7200 ఆక్టా-కోర్ ప్రాసెసర్‌తో ఆధారంగా పని చేస్తుంది. ఈ ఫోన్ 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 6.67 అంగుళాల

ఎమోఎల్‌ఈడీ డిస్‌ప్లేతో ఆకర్షిస్తుంది. బ్యాక్ కెమెరా విషయానికి వస్తే 2 ఎంపీ సెకండరీ సెన్సార్‌తో జత చేసిన 50ఎంపీ ప్రైమరీ సెన్సార్ ఉంటుంది. అలాగే 16 ఎంపీ సెల్ఫీ కెమెరా ఉంది. 8 జీబీ ం 128 జీబీ వేరయంట్‌లో వచ్చే ఈ ఫోన్ 5000 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే 44 వాట్స్ ఫాస్ట్ చార్జింగ్‌కు మద్దతునిస్తుంది. ఈ ఫోన్ ధర రూ.19,998గా ఉంది. మోటో జీ 85 ఫోన్ స్నాప్‌డ్రాగన్ 6ఎస్ జెన్-3 ఆక్టా-కోర్ ప్రాసెసర్‌తో పని చేస్తుంది. 120 హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 6.67 అంగుళాల పీఓఎల్‌ఈడీ డిస్‌ప్లేతో ఆకట్టుకుంటుంది బ్యాక్ కెమెరా సిస్టమ్‌లో 50 ఎంపీ ప్రైమరీ సెన్సార్, 8 ఎంపీ అల్ట్రా-వైడ్ లెన్స్ ఉన్నాయి. అయితే ఫ్రంట్ కెమెరా హై-రిజల్యూషన్ సెల్ఫీల కోసం 32 ఎంపీ సెన్సార్ ఆధారంగా పని చేస్తుంది. 33 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్‌కు మద్దతు ఇచ్చే 5000ఎంఏహెచ్ బ్యాటరీ ఈ ఫోన్ ప్రత్యేకత. ఈ ఫోన్ ధర రూ.19,198గా ఉంది.

# జాతీయం - అంతర్జాతీయం

## దిగొచ్చిన యోగి సర్కార్ నోయిడాలో రైతుల భారీ ఆందోళన

న్యూఢిల్లీ : యూపీలోని రైతు వ్యతిరేక యోగి ఆదిత్యనాథ్ సర్కార్‌పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, వృద్ధుల మీద పోలీసుల దౌర్జన్యంపై రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. యోగి సర్కార్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా బుధవారం గ్రేటర్ నోయిడాలోని యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై జీరో పాయింట్ వద్ద భారీ మహాపంచాయత్‌ను నిర్వహించారు. డిమాండ్లన్నీ సాధించే వరకు నోయిడా-ఢిల్లీ హైవేలోని దళిత్ ప్రేరణ స్థల్ వద్ద పగలు,

రాత్రి ఆందోళన కొనసాగించాలని మహాపంచాయత్ నిర్ణయించింది. శాంతియుతంగా నిరసన తెలిపే వారి ప్రాథమిక హక్కును ఉల్లంఘించి మంగళవారం జైలులో పెట్టిన 160 మంది రైతులందరినీ విడుదల చేయాలని యోగి సర్కారును డిమాండ్ చేసింది. 16 గంటల తర్వాత రైతు నేతలు, రైతులు, మహిళలు విడుదలయ్యారు. జైలు నుంచి విడుదలైన రైతులకు మహాపంచాయత్ ఘన స్వాగతం పలికింది. రైతు నేతలను భుజాలపైకి ఎక్కించుకుని రైతులు వేదిక వద్దకు తీసుకెళ్లారు. విడుదలైన రైతు నాయకులు డాక్టర్ రూపేష్ వర్మ, సుఖ్‌బీర్ ఖలీఫా, సునీల్ ఫౌజీ తదితరులు మహాపంచాయత్‌లో ప్రసంగించారు. ఏ అధికారినీ నమ్మొద్దనీ, అధికారులు రైతులను మోసం చేశారని విమర్శించారు. ఏడు రోజుల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో చర్చలు జరుపుతామని హామీ ఇచ్చి, రైతులను అరెస్టు చేసి జైలుకు పంపారని విమర్శించారు. రైతులకు అనుకూలంగా 10 శాతం ప్లాట్లు, భూ సేకరణ వల్ల కలిగే అన్ని ప్రయోజనాలు ఇవ్వాలని, అంతకంటే తక్కువ రైతులకు ఆమోదయోగ్యం కాదంటూ హైపవర్ కమిటీ చేసిన సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే మళ్లీ ఢిల్లీకి వెళ్తామని స్పష్టంచేశారు. ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జూ కృష్ణన్ మాట్లాడుతూ.. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులను అరెస్టు చేయడం ప్రభుత్వ అణచివేత విధానమనీ, రైతులను అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం రైతుల మనోధైర్యాన్ని విచ్ఛిన్నం చేయలేదని స్పష్టం చేశారు.




## పాలస్తీనా నుంచి ఇజ్రాయిల్ వైదొలగాల్సిందే

న్యూయార్క్ : తూర్పు జెరూసలేం సహా 1967 నుండి తన ఆక్రమణలో ఉన్న పాలస్తీనా భూభాగం నుండి ఇజ్రాయిల్ వైదొలగాల్సిందేనన్న డిమాండ్‌ను భారత్ సమర్థించింది. దీనికి సంబంధించి ఐక్యరాజ్యసమితి ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి మన దేశం అనుకూలంగా ఓటేసింది. ఈ ఓటింగ్ మంగళవారం జరిగింది. ఇజ్రాయిల్-పాలస్తీనా మధ్య జరుగుతున్న ఘర్షణలపై అంతర్జాతీయంగా జరుగుతున్న చర్చలో భాగంగానే ఐరాస జనరల్ అసెంబ్లీలో ఓటింగ్ నిర్వహించారు. 'పాలస్తీనా అంశానికి శాంతియుత పరిష్కారం' అనే శీర్షికతో రూపొందించిన ఈ తీర్మానాన్ని సెనెగల్ ప్రతిపాదించగా అత్యధికంగా సభ్య దేశాలు మద్దతు తెలిపాయి. పాలస్తీనా నుండి ఇజ్రాయిల్ వైదొలగాలని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని భారత్ సహా 157 దేశాలు ఆమోదించాయి. తీర్మానాన్ని కేవలం ఎనిమిది దేశాలు.. ఇజ్రాయిల్, అమెరికా, మైక్రోనేషియా, న్యూరూ, పాలవ్, పపువా న్యూ గునియా, అర్జెంటీనా, హంగరీ మాత్రమే వ్యతిరేకించాయి.

కామెరూన్, చెచియా, ఈక్వెడార్, జార్జియా, పరాగ్వే, ఉక్రెయిన్, ఉరుగ్వే సహా పలు దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. ఈ తీర్మానాన్ని భారత్ బలపరచడం ప్రాధాన్యతను సంతరించుకుంది. పాలస్తీనా విషయంలో దీర్ఘకాలంగా దేశం అనుసరిస్తూ వస్తున్న వైఖరిని ఇది ప్రతిబింబిస్తోంది. ఒకప్పటి మాండేటరీ పాలస్తీనా (1920-1948 మధ్యకాలంలో మనుగడలో ఉన్న భౌగోళిక రాజకీయ ప్రదేశం) భూభాగంలో రెండు దేశాలను ఏర్పాటు చేసి, తద్వారా ఇజ్రాయిల్-పాలస్తీనా ఘర్షణను నివారించడానికి ఉద్దేశించిన పరిష్కారానికి భారత్ ఎప్పటి నుండో మద్దతు ఇస్తోంది. మధ్యప్రాచ్యంలో శాంతి స్థాపనకు కట్టుబడి ఉన్నామని ఈ ఓటింగ్ ద్వారా భారత్ పునరుద్ఘాటించింది. ఇజ్రాయిల్ దురాక్రమణను అంతం చేసి, స్వతంత్ర పాలస్తీనా దేశాన్ని ఏర్పాటు చేయాలన్న ఐరాస పిలుపుతో ఏకీభవించింది.

## అమెరికాకు హైటెక్ మెటీరియల్స్ ఎగుమతి నిషేధం

బీజింగ్: అమెరికాకు గాలియం, జెర్మేనియం, యాంటీమోనీ మరియు కీలకమైన హైటెక్ మెటీరియల్స్ ఎగుమతులను చైనా నిషేధించింది. చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ మంగళవారం నిషేధాన్ని ప్రకటించింది. చైనా కంపెనీల కంప్యూటర్ చిప్‌ల తయారీ పరికరాలు, సాఫ్ట్‌వేర్, బ్యాండ్‌విడ్త్ మెమరీ చిప్‌లపై ఎగుమతి పరిమితులను విధించినట్లు అమెరికా ప్రకటించిన నేపథ్యంలో చైనా కొత్త నిర్ణయం తీసుకుంది. అమెరికాకు గాలియం వంటి వ్యూహాత్మక పదార్థాలను పంపేందుకు ఎగుమతిదారులు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని చైనా గతంలో కోరింది. 'ఎంటిటీ జాబితా' అని పిలవబడే యుఎస్ లో కొత్తగా జాబితా చేయబడిన 140 కంపెనీలలో దాదాపు అన్నీ చైనాకు చెందినవి. జాబితాలో ఉన్న ఇతర కంపెనీలు జపాన్, దక్షిణ కొరియా మరియు సింగపూర్‌లో చైనా యాజమాన్యంలో ఉన్నాయి. పెట్టుబడిదారీ దేశాల స్వార్థ ప్రయోజనాలకు వ్యతిరేకంగా చైనా వాణిజ్య అవసరాలు, హక్కులను కాలరాసే విధానాల అమలును గట్టిగా సమర్థిస్తామని చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రకటించింది.

## బందీలను తక్షణమే విడుదల చేయాలి



న్యూయార్క్: గాజాలో హమాస్ చెరలో వున్న ఇజ్రాయిల్ బందీలను తక్షణమే విడుదల చేయాలని అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన ట్రంప్ డిమాండ్ చేశారు. తాను ప్రమాణ స్వీకారం చేసేలోగా వారిని విడుదల చేయకపోతే నరకం చూపిస్తానని హెచ్చరించారు. తాను అధ్యక్షుడిగా ప్రమాణం చేసే జనవరి 20వ తేదీ లోగా బందీలను విడుదల చేయని పక్షంలో ఇక అక్కడ (మధ్య ప్రాచ్యంలో) నరకమేనని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ట్రూత్‌లో పోస్టు పెట్టారు. ఇజ్రాయిలీలను బందీలుగా చేయడానికి ఎవరైతే బాధ్యులో వారు కచ్చితంగా మిగిలిన వారికన్నా దెబ్బ తింటారన్నారు. ఈ హెచ్చరికలు చూస్తుంటే గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడుల్లో ఇకపై అమెరికా మిలటరీ ప్రత్యక్ష ప్రమేయం వుంటుందా అన్న అనుమానం తలెత్తుతోంది. కానీ దీనిపై వెంటనే స్పష్టత రాలేదు. ఆయన అధికారం చేపట్టే సమయానికి గాజాలోకాల్పుల విరమణ జరగగలదని మిత్రపక్షాలు ఆశిస్తున్నాయి. దీనిపై వ్యాఖ్యానించడానికి ఇజ్రాయిల్ ప్రధాని కార్యాలయం తిరస్కరించింది. కానీ ట్రంప్ వ్యాఖ్యలను ఇజ్రాయీ అధ్యక్షుడు ఇజాక్ హెర్జోగ్ స్వాగతించారు. బందీలందరూ తిరిగి వారి ఇళ్లకు చేరే క్షణం కోసం తామంతా ఆతృతగా ఎదురుచూస్తున్నామన్నారు. అమెరికా, ఇజ్రాయిల్‌ల్లో ద్వంద్వ పౌరసత్వం కలిగిన ఒమర్ న్యూట్రా మృతి చెందాడని ఇజ్రాయిల్ ప్రభుత్వం ధృవీకరించిన గంటల వ్యవధిలోనే ట్రంప్ హెచ్చరిక వెలువడింది. ఒమర్ న్యూట్రా మృతదేహం ఇంకా హమాస్ అదుపులోనే వుందని భావిస్తున్నారు. తమ విడుదల కోసం ట్రంప్ కృషి చేయాలని అంతకు కొన్ని రోజుల ముందే హమాస్ చెరలో వున్న మరో బందీ ఎడాన్ అలెగ్జాండర్ విజ్ఞప్తి చేశారు.

## రైల్వేను ప్రయివేటీకరించొద్దు



న్యూఢిల్లీ: లోక్‌సభలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రవేశపెట్టిన రైల్వే సవరణ బిల్లుపై చర్చ పూర్తయ్యింది. బిల్లుపై జరిగిన చర్చలో రైల్వేలను ప్రైవేటీకరణకు దూరంగా ఉంచాలని ప్రతిపక్ష ఎంపిలు కోరారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపి నీరజ్ మౌర్య రైల్వేలను ప్రైవేటీకరణ చేతుల నుండి దూరంగా ఉంచాలన్న అభ్యర్థనను పునరుద్ఘాటించారు. దేశానికి రైల్వే జీవనాధారమని, రైల్వే బోర్డు నిర్ణయాధికారంలో స్వతంత్రంగా ఉండేందుకు అనుమతించాలని అన్నారు.

చలికాలంలో పొగమంచు కారణంగా ప్రయాణంలో జాప్యానికి సంబంధించిన సమస్యలను లేవనెత్తారు. కోవిడ్ సమయంలో అనేక రైళ్లు రద్దు చేశారని, వాటిలో చాలా వరకు పునఃప్రారంభించలేదని తెలిపారు. రైల్వే బోర్డు నిర్ణయాలపై ప్రభుత్వం జోక్యం కొనసాగిస్తుందా? అని శివసేన (యుబిటి) ఎంపి అరవింద్ సావంత్ ప్రశ్నించారు. రైల్వే ప్రాజెక్టులకు భూసేకరణలో నిర్వాసితులకు పునరావాసం ఇంకా అందించలేదని అన్నారు. ప్రభుత్వం ఖాళీల భర్తీకి ప్రాధాన్యతనివ్వాలని సిపిఎం ఎంపి అమ్రారామ్ కోరారు. ప్రస్తుతం జరుగుతున్నట్లుగానే రైల్వే ఉద్యోగులపై పనిభారం పడకుండా ఉండేందుకు ఇది ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

లోకో పైలెట్‌లు, టికెట్ కలెక్టర్ (టిసి), టికెట్ ఎగ్జామినర్లు (టిఇ) సహా రైల్వేలోని ఉద్యోగులకు విశ్రాంతి, పనికోసం సరైన సమయం కల్పించడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అనేక ప్రాజెక్టులు, మరమ్మతు పనులు పూర్తి కావడానికి నిర్ణీత తేదీ లేకుండా పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. రైల్వే బోర్డులో షెడ్యూల్డ్ కులాలు, తెగల సభ్యులను చేర్చాలని సేలంపూర్ ఎంపి రామశంకర్ రాజ్‌భర్ కోరారు.

## చైనా సెమీ కండక్టర్ పరిశ్రమపై అమెరికా ఆంక్షలు

వాషింగ్టన్: చైనా సెమీ కండక్టర్ పరిశ్రమను లక్ష్యంగా చేసుకుంటూ అమెరికా కొత్త ఆంక్షలు విధించింది. చిప్‌లను తయారుచేసే నారా టెక్నాలజీ గ్రూప్‌తో సహా 140 కంపెనీలకు ఎగుమతులను నిలిపి వేసింది. చిప్ సామాగ్రి, సాఫ్ట్‌వేర్ తది తరాలపై ఆంక్షలతో పాటూ పలు చర్యలు కూడా తీసుకుంది. ఆ పరిశ్రమను అణచివేసే లక్ష్యంతో ఇలా అమెరికా పెద్ద ఎత్తున చర్యలు చేపట్టడమనేది గత మూడేళ్లలో ఇది మూడోసారి. అడ్వాన్స్‌డ్ నోడ్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్‌లను తయారుచేసేందుకు అవసర మయ్యే సెమీ కండక్టర్ తయారీ పరికరాలపై కొత్త నియంత్రణలు తీసుకువచ్చారు. అలాగే ఈ సర్క్యూట్‌లను తయారుచేసే లేదా అభివృద్ధిపరిచే సాఫ్ట్‌వేర్ సాధనాలపై కూడా కొత్త నియంత్రణలు విధించారు. సెమీ కండక్టర్ ఫాబ్రికేషన్ ప్లాంట్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీలతో సహా మొత్తంగా 140 కంపెనీలు అమెరికా వాణిజ్య శాఖ జాబితాలో వున్నాయి. ఇవన్నీ కూడా చైనా అధునాతన చిప్ లక్ష్యాలను మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు బీజింగ్ తరపున పనిచేస్తాయి. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో అమెరికా, జపాన్, డచ్ తయారీ సంస్థలు రూపొందించే చిప్ తయారీ పరికరాలు చైనాలోని చిప్ ప్లాంట్‌లకు ఎగుమతవకుండా దెబ్బ తీసేందుకు అమెరికా అధికారాలను విస్తరిస్తూ కొత్త నిబంధనలు తీసుకువచ్చారు. ఇజ్రాయిల్, మలేసియా, సింగపూర్, దక్షిణ కొరియా, తైవాన్‌ల్లో తయారయ్యే పరికరాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. జపాన్, నెదర్లాండ్స్‌ల్లో మినహాయింపు వుంటుంది. విస్తరించిన విదేశీ ప్రత్యక్ష ఉత్పత్తి నిబంధన 16 కంపెనీలకు వర్తించబడుతుంది. ఇవన్నీ కూడా చైనా చిప్ తయారీ కార్యకలాపాలకు అత్యంత కీలకమైనవి.

## సంభాల్‌కు నోఎంట్రీ

లక్నో: హింసతో అట్టుడికిన యూపీలోని సంభాల్‌లో పర్యటించటానికి సిద్ధమైన కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలను పోలీసులు అడ్డుకున్నారు. యూపీలోని తమ పార్టీ ఎంపీల బృందంతో కలిసి వీరిద్దరూ అక్కడ పర్యటించాలనుకున్నారు. అయితే, యూపీ పోలీసులు మాత్రం వీరిని సంభాల్‌కు వెళ్లటానికి అనుమతించలేదు. సంభాల్‌లో విధించిన నిషేదాజ్ఞలను చూపుతూ.. పోలీసు అధికారులు రాహుల్, ప్రియాంకల కాన్వాయ్‌ని ఘాజీపూర్ సరిహద్దు వద్ద నిలిపివేశారు. అక్కడ బారికేడ్లను ఏర్పాటు చేశారు. దీంతో ఆ రహదారిపై తీవ్రంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సంభాల్‌కు తానొక్కడినైనా వెళ్తానని రాహుల్ సీనియర్ పోలీసు అధికారులతో మాట్లాడారు. అయినప్పటికీ, పోలీసులు అందుకు ఒప్పుకోలేదు. పోలీసుల తీరును రాహుల్ ఖండించారు. ఇది తన రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనగా అభివర్ణించారు. వాస్తవాలను తొక్కి పెట్టేందుకు బీజేపీ పోలీసులను ఉపయోగిస్తున్నదని ఆయన ఆరోపించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా సంభాల్‌కు వెళ్లి పర్యటించటం తన హక్కు, విధి అనీ, అయితే తనను అడ్డుకున్నారని రాహుల్ 'ఎక్స్' వేదికగా వివరించారు. అయితే, పోలీసులు ఎంతకూ అనుమతించకపోవటంతో దాదాపు రెండు గంటల తర్వాత రాహుల్, ప్రియాంకలు ఢిల్లీకి తిరుగు పయనమయ్యారు. సంభాల్‌లోని మసీదు సర్వే అంశం అక్కడ తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసి నలుగురి మరణాలకు కారణమైన విషయం విదితమే.

## షిండేశకం ముగిసింది..



ముంబయి : మహారాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండేపై శివసేన (యుబిటి) నేత సంజయ్ రౌత్ గురువారం విరుచుకుపడ్డారు. షిండే శకం ముగిసిందని, ఆయన మళ్లీ ఇక ఎప్పటికీ ముఖ్యమంత్రి కాలేరని ఎద్దేవా చేశారు. మహాయుతి కూటమి బుధవారం దేవేంద్ర ఫడ్నవీస్‌ను తదుపరి ముఖ్యమంత్రిగా, షిండేను ఉప ముఖ్యమంత్రిగా ప్రకటన విడుదల చేసిన తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. షిండేను బిజెపి పావులా వాడుకుందని, ఇప్పుడు పక్కకు విసిరేసిందని సంజయ్ రౌత్ ఎద్దేవా చేశారు. షిండే శకం ముగిసిపోయి రెండేళ్లు అయ్యిందని, ఇప్పుడిక ఆయన అవసరం బిజెపికి లేదని అన్నారు. షిండే మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాలేరని చెప్పారు. అవసరసమైతే షిండే పార్టీని కూడా బిజెపి విచ్ఛిన్నం చేయగలదని.. ఇది ప్రధాని మోడీ రాజకీయ పంథా అని అన్నారు. స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ.. 15 రోజులైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయారు. అంటే వారి కూటమిలో ఏదో లోపం ఉందని అర్థమౌతుందని అన్నారు. ఇవాళ కాకపోతే తర్వాతైనా బయటికి వస్తుందని చెప్పుకొచ్చారు.



## అస్సాంలో గొడ్డు మాంసం నిషేధం

అస్సాం : గొడ్డు మాంసం తినడాన్ని నిషేధిస్తున్నట్లు అస్సాంలోని బిజెపి ప్రభుత్వం ప్రకటించింది. ముస్లిం ఓటర్లను ప్రభావితం చేసేందుకు రాజకీయ పార్టీలు గొడ్డు మాంసం పంపిణీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు భూపేన్ కుమార్ బోరా, ధుబ్రీ ఎంపీ రకీబుల్ హుస్సేన్‌ల ప్రకటనలను విశ్లేషించిన తర్వాత తమ మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ తెలిపారు. ఈ ప్రకటనతో హోటళ్లు, రెస్టారెంట్లు, పండుగలు మరియు కమ్యూనిటీ కార్యక్రమాలలో గొడ్డు మాంసం తినడం నిషేధించబడింది. మతపరమైన, సామాజిక, ఇతర ప్రజా కార్యక్రమాలలో గొడ్డు మాంసం వడ్డించబడదని తెలిపారు. అస్సాం పశుసంరక్షణ చట్టం 2021ని బలోపేతం చేయడానికి ఈ నిబంధన జోడించబడుతుందని ఆయన చెప్పారు. గొడ్డు మాంసం వినియోగాన్ని నిషేధించే రాష్ట్ర క్యాబినెట్ చర్యను ఎమ్మెల్యే, మైనారిటీ ఆధారిత ఆల్ ఇండియా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి హాఫీజ్ రఫీకుల్ ఇస్లాం వ్యతిరేకించారు. బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ప్రజలు ఏమి తినాలో లేదా ఏమి ధరించాలో కేబినెట్ నిర్ణయించకూడదని అన్నారు. గొడ్డు మాంసం విషయంలో బీజేపీకి పొంతన లేకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. గోవా లేదా ఇతర ఈశాన్య రాష్ట్రాల్లో బిజెపి గోమాంసాన్ని నిషేధించలేదని, అస్సాంలో ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. తాము ఈ నిర్ణయాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా మన్మోహన్ ప్రమాణ స్వీకారం



న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్ గురువారం సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా ఆయనతో ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టు ఇతర సిట్టింగ్ జడ్జీల సమక్షంలో సుప్రీంకోర్టులో ఈ వేడుక జరిగింది. జస్టిస్ మన్మోహన్ ప్రమాణస్వీకారంతో .. సుప్రీంకోర్టులో జడ్జీల సంఖ్య 33కి చేరింది. 1962 , డిసెంబర్ 17 జన్మించిన జస్టిస్ మన్మోహన్ 1987లో ఢిల్లీ క్యాంపస్ లా సెంటర్ నుండి ఎల్ ఎల్ బి పూర్తి చేశారు. అదే ఏడాది సుప్రీంకోర్టు, ఢిల్లీ హై కోర్టులో ప్రాక్టీస్ చేస్తూ న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. 2003లో సీనియర్ న్యాయవాదిగా నియమితులైన ఆయన 2008లో ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2009లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2023లో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా, 2024లో ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. నవంబర్ 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ మన్మోహన్‌ను అత్యున్నత న్యాయస్థానానికి సిఫారసు చేసిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 3న కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.

## ప్యాకేజ్డ్ నీరు ప్రమాదకరమే !

న్యూఢిల్లీ : సీసాలలో ప్యాక్ చేసి విక్రయించే తాగునీరు, మినరల్ వాటర్ సురక్షితమైనదని భావిస్తున్నారా? అయితే మీ అభిప్రాయం సరైంది కాదని దేశీయ ఆహార నియంత్రణ సంస్థ ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ (ఎఫ్ఎస్ఎస్ఎఐ) తేల్చేసింది. ప్యాకేజ్డ్ తాగునీరు, మినరల్ వాటర్%ౖ%ఈ రెండింటితోనూ ముప్పుందని స్పష్టం చేసింది. ఈ నీటిని నిరంతరం పరీక్షిస్తూ, తనిఖీలు నిర్వహిస్తూ కఠినమైన రక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపింది. ప్యాకేజ్డ్ తాగునీటికి, మినరల్ వాటర్‌కు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) సర్టిఫికేషన్ అవసరం లేకుండా అక్టోబరులో కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. ప్యాకేజ్డ్ తాగునీటిని, మినరల్ వాటర్‌ను ఉత్పత్తి చేసే వారు, ప్రాసెస్ చేసే వారు లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందడానికి ముందు విధిగా తనిఖీలు చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం గత నెల 29వ తేదీ నుండే అమలులోకి వచ్చింది.

# చక్కని ఆరోగ్యం

## బీరకాయ బెనిఫిట్స్ తెలిస్తే వదిలిపెట్టరు



బిరకాయలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే బీరకాయలో జింక్, ఐరన్, పొటాషియం విటమిన్లతో పాటు ఎన్నో ఖనిజాలు ఉంటాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థను మరింత మెరుగుపరుస్తాయి. ముఖ్యంగా బీరకాయతో కలిగే ప్రయోజనాల్లో.. బీరకాయ బెనిఫిట్స్ తెలిస్తే వదిలిపెట్టరు.. ఇమ్యూనిటీ పెరగడంతో పాటు, గుండెకు కూడా మంచిదే..! ఎన్నో అనారోగ్య సమస్యలను దూరం చేసే పోషకాలు కూరగాయల్లో ఉంటాయి. అలాంటి కూరగాయల్లో బీరకాయ కూడా ఒకటి. బీరకాయలో తక్కువ కేలరీలతో పాటు ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లతో పాటు విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయి. బీరకాయ జీర్ణక్రియను మరింత మెరుగ్గా పనిచేసేలా చేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో బీరకాయ ఎంతో మేలు చేస్తుంది.. బీరకాయ తీసుకోవడం వల్ల కలిగే ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇక్కడ తెలుసుకుందాం.. బీరకాయలో నీరు, ఫైబర్ కంటెంట్ అధికంగా ఉంటుంది. బీరకాయలో విటమిన్ ఏ, సీ, ఐరన్, మెగ్నీషియం, విటమిన్ బి6, పొటాషియం, సోడియం లభిస్తాయి. ఇందులో మంచి మొత్తంలో పొటాషియం ఉంటుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మధుమేహం బాధితుల్లో రక్తంలోని షుగర్ స్థాయిలను నియంత్రించడంలో బీరకాయ ఎంతో మేలు చేస్తుంది. బీరకాయలో చరంటిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది రక్తంలోని షుగర్ స్థాయిలు అదుపులో ఉండేలా చేస్తుంది. బీరకాయలో ఉండే పీచు పదార్థం రక్తంలోని షుగర్ లెవల్స్ ఆకస్మికంగా పెరగడాన్ని నివారిస్తుంది. బీరకాయలో ఉండే మంచి మొత్తంలో పీచు ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. బరువును తగ్గించడంలో బీరకాయ సహాయపడుతుంది. ఆకలిని తగ్గించడమే కాకుండా అతిగా తినడాన్ని నివారిస్తుంది.. శరీరంలోని అదనపు నీటిని తొలగిస్తుంది. దీంతో శరీర బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. అధిక బరువుతో ఇబ్బంది పడేవారు తరచూగా బీరకాయ తీసుకోవడం వల్ల లాభం ఉంటుంది. బీరకాయలో కొవ్వులు తక్కువగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పటిష్టం చేయడానికి బీరకాయ చాలా ఉపయోగపడుతుంది. బిరకాయలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే బీరకాయలో జింక్, ఐరన్, పొటాషియం విటమిన్లతో పాటు ఎన్నో ఖనిజాలు ఉంటాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థను మరింత మెరుగుపరుస్తాయి. బీరకాయ చర్మ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. వృద్ధాప్య సంకేతాలను దూరం చేస్తుంది. బీరకాయలో ఉండే విటమిన్ సి, కెరిటన్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. బీరకాయలో ఉండే సిలికా అనే ఖనిజం చర్మం, జుట్టు, గోళ్లు ఆరోగ్యంగా ఉంచేందుకు దోహదం చేస్తుంది. బీరకాయను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మ సమస్యలు తీరిపోయి చర్మ సౌదర్యం పెరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.



## లవంగంతో ప్రయోజనాలు

లవంగాలు మన శరీరానికి అనేక పోషకాలను అందిస్తాయి. లవంగాలలో ఉండే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఆయుర్వేదంలో లవంగాలను పూర్వం నుంచి ఉపయోగిస్తున్నారు. లవంగాలు సీజనల్ వ్యాధులు,ఇన్ఫెక్షన్లను దూరంగా ఉంచేలా చేస్తాయి. కొలెస్ట్రాల్, రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడం నుండి ఎముకల ఆరోగ్యం వరకు లవంగాలతో కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. లవంగాలలో ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం, సోడియం, కార్బోహైడ్రేట్లు, హైడ్రాలిక్ యాసిడ్, విటమిన్ ఏ, మాంగనీస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. లవంగాల వినియోగం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కీళ్ల నొప్పులు, వికారం, కడుపునొప్పి, గ్యాస్ట్రిక్, దంత ఆరోగ్య సమస్యలను తగ్గిస్తుంది. రోజుకు ఒక లవంగాన్ని నమలడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందుతారు. రోజూ ఉదయాన్నే రెండు లవంగాలను నమలడం వల్ల జీర్ణక్రియ జరుగుతుంది. తీవ్రమైన దగ్గుతో ఇబ్బంది పడుతున్న వారికి లవంగం మంచి ఉపశమానాన్ని ఇస్తుంది. దంత సమస్యలను నివారించే శక్తి కూడా లవంగాలకు ఉంది. లవంగాలలో ఉండే యాంటీ జింజివిటిస్, యాంటీప్లేక్ లక్షణాలు దంతాలను ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడతాయి.. లవంగాలు నోటిలోని సూక్ష్మజీవులను నిరోధించడంలో సహాయపడటమే కాకుండా, చిగుళ్లలో ఇన్ఫెక్షన్, మంట, నొప్పి నుంచి ఉపశమనం అందిస్తాయి. అంతేకాదు..లవంగాలను చక్కెర స్థాయిని నియంత్రించే శక్తి కూడా ఉంది. దీని కోసం లవంగం టీ తయారు చేసుకుని తీసుకోవాలి. ఇందుకోసం ఒక గ్లాసు నీటిలో 8–10 లవంగాలను మరిగించాలి. ఆ తరువాత, నీటిని ఫిల్టర్ చేసి కొద్దిగా చల్లారిన తర్వాత తాగాలి. దీంతో అద్భుత ప్రయోజనం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చర్మ సమస్యలకు కూడా లవంగంతో చెక్ పెట్టొచ్చు అంటున్నారు నిపుణులు. ఇందుకోసం లవంగాన్ని మెత్తగా నూరి, మొటిమల మీద రాస్తే, మొటిమ పక్కకు విస్తరించకుండా త్వరగా రాలిపోతుంది. అలాగే, వాంతి అవుతుందనిపించినప్పుడు లవంగాన్ని వాసన చూడాలి. అలాగే లవంగం రసాన్ని చప్పరించినా ఫలితం ఉంటుంది.

## డయాబెటిక్‌లో సబ్జా గింజల మ్యాజిక్

శరీరంలోని బ్లడ్ షుగర్ లెవెల్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో సహాయపడుతుంది. తక్కువ నీరు త్రాగడం, సరైన జీవనశైలి కారణంగా యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వస్తుంది. సబ్జా గింజలు వీలైనంత ఎక్కువ నీరు త్రాగడమే కాకుండా..చెడు ఆహారపు అలవాట్లు, అస్తవ్యస్థమైన జీవనశైలి కారణంగా అనేక రోగాలు ప్రజలను వెంటాడుతున్నాయి. ప్రస్తుతం చాలా మంది ప్రజలు మధుమేహం, మలబద్ధకం వంటి సమస్యలను ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. చిన్నవయసులోనే చాలా మంది మధుమేహం బారినపడుతున్నారు. నీరు, సరైన ఫైబర్ ఆహారాలు లేకపోవడం వల్ల మలబద్ధకం సమస్యతో ఇబ్బందిపడుతున్నారు. ఇటువంటి సమస్యలను తగ్గించడానికి లేదా ఉపశమనం పొందడానికి ఇంటి నివారణలు చక్కటి ఫలితాలను ఇస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదంలో చాలా ప్రయోజనకరంగా భావించే సబ్జా గింజలతో మధుమేహం, మలబద్ధకాన్ని ఎలా నివారించవచ్చో ఇక్కడ తెలుసుకుందాం..మధుమేహం నయం కాదు. కాని కొన్ని ఇంటి చిట్కాలు, ఆయుర్వేద ఔషధాలు తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చునని వైద్య నిపుణులు చెబుతున్నారు. అందులో ముఖ్యంగా సబ్జా



విత్తనాలు మధుమేహులకు మంచి హోం రెమిడీగా చెబుతున్నారు. సబ్జా విత్తనాల్లో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉన్నాయి. మీరు తరచుగా మలబద్ధకంతో బాధపడుతుంటే, ప్రతిరోజూ సబ్జా గింజలను తినండి. ఇందులో పీచు పుష్కలంగా ఉండి మలబద్ధకాన్ని దూరం చేస్తుందని చెబుతున్నారు. మధుమేహంతో బాధపడేవారు సబ్జా గింజలను తీసుకోవచ్చు. వీటిని నీళ్లలో నానబెట్టుకుని తాగటం వల్ల మంచి ఫలితాలను పొందుతారు.

ఖాళీ కడుపుతో సబ్జా నీటిని తాగటం వల్ల ఫలితం ఉంటుంది. శరీరంలోని బ్లడ్ షుగర్ లెవెల్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో సహాయపడుతుంది. తక్కువ నీరు త్రాగడం, సరైన జీవనశైలి కారణంగా యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వస్తుంది. సబ్జా గింజలు వీలైనంత ఎక్కువ నీరు త్రాగడమే కాకుండా మూత్రనాళ ఇన్ఫెక్షన్లను కూడా నయం చేస్తాయి. అంతేకాదు.. తలనొప్పి, గొంతులో మంట, ఆస్తమా, తీవ్రమైన జ్వరం వంటి అనేక సమస్యల నుంచి సబ్జా గింజలు ఉపశమనం కలిగి నీళ్లలో సబ్జా గింజలను నానబెట్టుకొని, వాటిని తినేయాలని చెబుతున్నారు.

## సైలెంట్‌గా ఉంటే కలిగే లాభాలు



పెద్ద పెద్ద శబ్దాలు, గట్టిగా అరుచుకోవడం వల్ల మన శరీరంతో పాటు మనస్సు, మెదడును కూడా ప్రభావితం చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీంతో మనలో ఒత్తిడి పెరుగుతుందని చెబుతున్నారు. మానసిక ఆరోగ్యానికి మౌనం ఎంతో బాగా ఉపయోగపడుతుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మౌనంగా ఉండడం వల్ల మనలో ఒత్తిడిని తగ్గిస్తుంది. మిమ్మల్ని మీరు ప్రశాంతంగా ఉండేలా చేస్తుంది. దీంతో హాయిగా నిద్ర పడుతుందని, రక్తపోటు సమతుల్యం అవుతుందని చెబుతున్నారు. మౌనంగా ఉండడం వల్ల మెదడు ఆరోగ్యం చాలా బాగుంటుంది. మెదడుకు సంబంధించిన సమస్యలు దరి చేరకుండా ఉంటాయి. మీ మౌనంతో జ్ఞాపకశక్తిని కూడా పెంచుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు. రోజులో ఓ గంటపాటు మౌనంగా ఉండడం వల్ల మీలో క్రియేటివిటీని పెంచుకోవచ్చు అంటున్నారు నిపుణులు. సైలెంట్‌గా ఉండటం వల్ల ఒత్తిడి తగ్గి ప్రశాంతంగా ఉంటారు. దీంతో నిద్రలేమి సమస్య నుంచి బయటపడవచ్చు అంటున్నారు.

ఫలితంగా సుఖంగా, ప్రశాంతంగా నిద్రపోవడానికి వీలు అవుతుంది. అంతేకాదు, మౌనంగా ఉండడం వలన కమ్యూనికేషన్ కూడా పెరుగుతుంది. కమ్యూనికేషన్ స్కిల్స్‌ను ఇంప్రూవ్ చేసుకోవచ్చు. ప్రశాంతతను పెంపొందించడానికి మౌనం బాగా పనిచేస్తుంది. రోజూ కాసేపు సైలెంట్‌గా ఉంటే ఎంతో ప్రశాంతంగా ఉండొచ్చు. ఒత్తిడి కూడా ఉండదు. దీంతో గుండె సమస్యలు కూడా రాకుండా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు, మౌనం వల్ల శరీరంలో రక్త ప్రసరణ కూడా బాగా జరుగుతుంది. మీలో కోపం అదుపులో ఉండాలంటే మౌనం చక్కగా పనిచేస్తుంది. రోజూ కాసేపు సైలెంట్‌గా ఉండడం వల్ల కోపం బాగా తగ్గుతుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. మౌనంగా ఉంటే ప్రశాంతత వస్తుంది. దానితో మంచి నిర్ణయాలు తీసుకుంటారు. మిమ్మల్ని మీరు ఇంప్రూవ్ చేసుకోవచ్చు. ఆవేశంలో తీసుకునే నిర్ణయాల వల్ల ముందుకు వెళ్లలేము. కానీ మౌనంగా ఉంటే అనుకున్నవి సాధించగలం అంటున్నారు

నిపుణులు. శరీరం ఆరోగ్యంగా ఉన్నప్పుడు మనలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఫలితంగా సంతోషకరమైన జీవనాన్ని సాగించగలుగుతాం. కాబట్టి మౌనానికి ఉన్న శక్తిని అర్థం చేసుకోవాంటున్నారు. కనీసం రోజుకు గంట సేపైనా నిశ్శబ్దంగా ఉండి మనం మన శరీరాన్ని, మనసును కంట్రోల్ లో ఉంచుకోవాలని మానసిక ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.




## యాంటీబయాటిక్స్ తీసుకుంటున్నారా?

నిపుణుల సలహా మేరకు మాత్రమే యాంటీబయాటిక్స్ చాలా జాగ్రత్తగా వాడాలని, యాంటీబయాటిక్స్ ఎక్కువ కాలం తీసుకోకూడదని నిపుణులు భావిస్తున్నారు. మీరు సాధారణ.. దీర్ఘకాలం పాటు యాంటీబయాటిక్స్ తీసుకోవడం వల్ల తీవ్రమైన మెదడు వ్యాధి (పార్కిన్సన్స్ డిసీజ్) వచ్చే అవకాశం ఉందని దక్షిణ కొరియాలోని సియోల్ నేషనల్ యూనివర్సిటీ హాస్పిటల్ పరిశోధకులు తెలిపారు. యాంటీబయాటిక్స్ సాధారణంగా బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లను తగ్గించడానికి, బ్యాక్టీరియా పెరగకుండా నిరోధించడానికి ఉపయోగిస్తారు. సాధారణ ఔషధంతో పాటుగా, యాంటీబయాటిక్ ఔషధం కూడా ఇవ్వబడుతుంది. దక్షిణ కొరియాలోని సియోల్ నేషనల్ యూనివర్శిటీ హాస్పిటల్ పరిశోధకులు యాంటీబయాటిక్స్ దీర్ఘకాలం తీసుకోవడం తీవ్రమైన మెదడు వ్యాధికి (పార్కిన్సన్స్ వ్యాధి) కారణమవుతుందని చెప్పారు. యాంటీబయాటిక్స్ మీ మెదడును ఎలా ప్రభావితం చేస్తాయో చెప్పండి. సియోల్ నేషనల్ యూనివర్శిటీ హాస్పిటల్ పరిశోధకులు 40, అంతకంటే ఎక్కువ వయస్సు గల 298379 మందిపై పరిశోధనలు చేశారు. 1 సంవత్సరం పాటు యాంటీబయాటిక్స్ తీసుకున్న వారిలో, అలాగే 121 రోజులకు పైగా యాంటీబయాటిక్స్ తీసుకున్న వారిలో పార్కిన్సన్స్ వ్యాధి ప్రమాదం 29% పెరిగిందని, 121 రోజులు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు యాంటీబయాటిక్స్ తీసుకున్న వారిలో 37 శాతం ప్రమాదం ఉందని అధ్యయనం కనుగొంది. నిపుణుల సలహా మేరకు మాత్రమే యాంటీబయాటిక్స్ చాలా జాగ్రత్తగా వాడాలని, యాంటీబయాటిక్స్ ఎక్కువ కాలం తీసుకోకూడదని నిపుణులు భావిస్తున్నారు. మీరు సాధారణ ఔషధంతో సాధారణ ఫ్లూ లేదా వైరస్ను తగ్గించవచ్చు. అధిక మొత్తంలో యాంటీబయాటిక్స్ తీసుకోవడం మొత్తం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ముఖ్యంగా వృద్ధులకు లేదా పిల్లలకు యాంటీబయాటిక్స్ నిపుణులను సంప్రదించిన తర్వాత మాత్రమే ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. పార్కిన్సన్స్ వ్యాధి అనేది నాడీ సంబంధిత రుగ్మత. ఇది మన మొత్తం ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

దీని సాధారణ లక్షణాలు చేతులు వణుకు, కండరాలు దృఢత్వం, సమతుల్యతను కాపాడుకోవడంలో సమస్య. మెదడులో కండరాల కదలికను నియంత్రించే డోపమైన్ అనే రసాయనం లేకపోవడం దీనికి కారణం. యాంటీబయాటిక్స్ ఉపయోగించడం వల్ల పేగు మైక్రోబయోటాలో మార్పులు సంభవిస్తాయని పరిశోధనలు కూడా



# సినిమా



## వ్యోమగామిగా బాలకృష్ణ..

### టైమ్ మిషన్ ఈజ్ బ్యాక్ అంటూ ఆదిత్య 369 సీక్వెల్‌పై క్లారిటీ

సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో తొలి భారతీయ సైన్స్ ఫిక్షన్ సినిమాగా వచ్చిన చిత్రం ఆదిత్య 369 టైం మిషన్ కాన్సెప్ట్‌తో బాలకృష్ణ హీరోగా వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద వసూళ్లు వర్షం కురిపించి.. ఆల్‌టైమ్ సూపర్ హిట్ మూవీగా నిలిచింది. ఈ ఎవర్‌గ్రీన్ సినిమాకు సీక్వెల్ రాబోతుందంటూ ఇప్పటికే చాలా వార్తలు తెరపైకి వచ్చాయి. మూవీ లవర్స్‌తోపాటు నందమూరి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆ టైం రానే వచ్చింది. ఆదిత్య 369 సీక్వెల్‌పై క్లారిటీ ఇచ్చేశాడు బాలకృష్ణ. ఈ సీనియర్ యాక్టర్ హెూస్ట్‌గా వ్యవహరిస్తున్న టాక్ షో అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే ఎపిసోడ్ 6 లుక్‌తో సీక్వెల్‌పై క్లారిటీ ఇచ్చేశాడు. వ్యోమగామిగా మారిపోయిన్ ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆదిత్య 999 మ్యాక్స్ టైటిల్‌తో రాబోతున్న ఈ మూవీలో నందమూరి మోక్షజ్ఞ లీడ్ రోల్‌లో కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఇదే నిజమైతే మోక్షజ్ఞ కెరీర్‌లోనే వన్ ఆఫ్ ది ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోనుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ సీక్వెల్‌పై ఫుల్ ఎపిసోడ్‌లో పూర్తి వివరాలు వెల్లడించబోతున్నాడు బాలయ్య. డిసెంబర్ 6న ఆహాలో ఫుల్ ఎపిసోడ్ స్ట్రీమింగ్ కానుంది. మోక్షజ్ఞ ప్రస్తుతం ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడని తెలిసిందే. మరి ఆదిత్య 369 రెండో సినిమాగా రాబోతుందా..? అనేది తెలియాల్సి ఉంది.



## విడుదల తేదీ ప్రకటించిన అజయ్ దేవగన్ 'రైడ్ 2'

బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో వచ్చిన చిత్రం 'రైడ్'. ఇలియానా కథానాయికగా నటించగా.. సౌరభ్ శుక్లా, సానంద్ వర్మ కీలక పాత్రల్లో నటించారు. 2018లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి హిట్ అందుకుంది. కేవలం రూ.40 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం రూ.150 కోట్ల వరకు వసూళ్లను రాబట్టింది. ఇక ఇదే సినిమాను తెలుగులో మిస్టర్ బచ్చన్ పేరిటా రీమేక్ చేయగా.. డిజాస్టర్‌గా నిలిచింది. అయితే 6 సంవత్సరాల తరువాత బాలీవుడ్‌లో ఈ సినిమాకు సీక్వెల్ రాబోతున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. 'రైడ్ 2'లో కూడా అజయ్ దేవగణ్ హీరోగా నటిస్తుండగా.. రితేష్ దేశ్‌ముఖ్, వాణి కపూర్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. అయితే ఈ సినిమాను మొదట ఫిబ్రవరి 21 2025 మహాశివరాత్రి కానుకగా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ విడుదల తేదీని ఫిబ్రవరి నుంచి మేకి వాయిదా వేశారు. ఈ సినిమాను మే 1న విడుదల చేయనున్నట్లు తాజాగా ప్రకటించారు. ఈ సినిమాకు రాజ్ కుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. పనోరమా స్టూడియోస్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కుమార్ మంగత్ పాఠక్, అభిషేక్ పాఠక్, క్రిషన్ కుమార్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.





## పుష్ప యాక్టర్ ఫహద్ ఫాసిల్ బాలీవుడ్ ఎంట్రీ.. లవ్ స్టోరీ అట..!

టాలీవుడ్‌లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకోవడంతో పాన్ ఇండియా స్టార్‌డమ్ సంపాదించిన అతికొద్ది మంది మాలీవుడ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు ఫహద్ ఫాసిల్ ఇటీవలే రజినీకాంత్ వెట్టైయాన్ సినిమాతో ప్రేక్షకులను పలుకరించాడు. ఫహద్ ఫాసిల్ నటిస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ పుష్ప ది రూల్ డిసెంబర్ 5న గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా ఈ స్టార్ యాక్టర్ బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారుతుంది. ఇంతియాజ్ అలీ దర్శకత్వంలో సినిమా చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసినట్టు బాలీవుడ్ వర్గాల సమాచారం. లవ్‌స్టోరీగా రాబోతున్న ఈ చిత్రంలో యానిమల్ ఫేం తృప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తుందని ఇన్‌సైడ్ టాక్. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని సమాచారం. తృప్తి డిమ్రి ఇప్పటికే ఇంతియాజ్ అలీ లైలా మజ్ను సినిమాలో నటించింది. మరి ఈ క్రేజీ కాంబినేషన్ సిల్వర్ స్క్రీన్‌పై ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేయబోతుందని తెలుసుకోవాలంటే మరికొంతకాలం వెయిట్ చేయాల్సిందే.




## జాట్ మాస్ ఫీస్ట్..

### గోపీచంద్-సన్నీడియోల్ టీం ఎక్జయిటింగ్ న్యూస్

టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని బీటౌన్ డెబ్యూ ఇస్తున్నాడని తెలిసిందే. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా ఎస్‌డీజీఎంగా రాబోతున్న ఈ చిత్రానికి జాట్ టైటిల్‌ను ఫైనల్ చేశారు. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఇప్పటికే మాస్ ఫీస్ట్ లోడింగ్ అంటూ మేకర్స్ లాంచ్ చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఇవాళ సాయత్రం 4:05 గంటలకు ఎక్జయిటింగ్, భారీ అనౌన్స్‌మెంట్ అంటూ కొత్త లుక్ విడుదల చేశారు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో బీటౌన్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీకి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. రిషి పంజాబి సినిటోగ్రాఫర్ కాగా.. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలపై మేకర్స్ రాబోయే రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు.

# ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం

**ముంబై:** మహారాష్ట్రలో 'మహాయుతి' కూటమి కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. బీజేపీ లెజిస్లేచర్ పార్టీ నేతగా ఎన్నికైన దేవేంద్ర ఫడ్నవిస్ కూటమి భాగస్వాములైన ఏక్‌నాథ్ షిండే అజిత్ పవార్‌తో కలిసి గవర్నర్ రాధాకృష్ణన్‌ను రాజ్‌భవన్‌లో బుధవారం మధ్యాహ్నం కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు.
దీనికి ముందు, బుధవారం ఉదయం విధాన్ భవన్‌లో జరిగిన మహారాష్ట్ర బీజేపీ లెజిస్లేచర్ పార్టీ నేతగా దేవేంద్ర ఫడ్నవిస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికను గుజరాత్ మాజీ మంత్రి, బీజేపీ కేంద్ర పరిశీలకులు విజయ్ రూపాని అధికారికంగా ప్రకటించారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కూడా కేంద్ర పరిశీలకులుగా హాజరయ్యారు. బీజేపీ ఎల్‌పీ నేతగా ఫడ్నవిస్ ఎన్నికతో మూడోసారి ముఖ్యమంత్రిగా ఆయన పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగగమైంది. గురువారంనాడు ముంబైలోని ఆజాద్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకారం కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేవేంద్ర ఫడ్నవిస్ ముఖ్యమంత్రిగా, ఉప ముఖ్యమంత్రులుగా ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రమాణ స్వీకారం చేస్తారని బీజేపీ వర్గాల సమాచారం.
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 20న జరుగగా, ఫలితాలు నవంబర్ 23న వెలువడ్డాయి. 'మహాయుతి' కూటమి అత్యధిక సీట్లతో ఘనవిజయం సాధించింది. కూటమిలోని ప్రధాన భాగస్వామ్య పార్టీ అయిన బీజేపీ 132 సీట్లతో ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. దీంతో ఈసారి సీఎం పదవిని తమ పార్టీనే చేపట్టాలని, తద్వారా మహారాష్ట్రలో బీజేపీని మరింత బలోపేతం చేయాలని బీజేపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. బీజేపీ పెద్దల నిర్ణయానికి కట్టుబడి ఉంటామని షిండే ప్రకటించడంతో ప్రభుత్వం ఏర్పాటులో తలెత్తిన ప్రతిష్టంభనకు తెరపడింది.



# ప్రభుత్వంలో ఉండేందుకు షిండే అంగీకరించారు

**ముంబై:** మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ఎంపికైన దేవేంద్ర ఫడ్నవిస్ ప్రభుత్వం ఏర్పాటుకు తమను ఆహ్వానించాల్సిందిగా గవర్నర్‌ను బుధవారం మధ్యాహ్నం కోరారు. ఆయనతో పాటు 'మహాయుతి' భాగస్వామ్య నేతలైన ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ సైతం గవర్నర్‌ను కలిశారు. అనంతరం ఫడ్నవిస్, షిండే సంయుక్తంగా మీడియా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య మైత్రీబంధం వెల్లివిరిసింది. ఎన్నికల ఫలితాలకు, సీఎం ప్రకటనకు మధ్య రెండు వారాల జాప్యం తలెత్తడాన్ని తేలిగ్గా కొట్టివేశారు. సీఎం పదవి అనేది కేవలం సాంకేతిక అంశమేనని, తామిద్దరూ కలిసికట్టుగా నిర్ణయాలు తీసుకుంటామని, ఇక ముందు కూడా అదే కొనసాగుతుందని ఫడ్నవిస్ తెలిపారు.

**షిండేకు ప్రత్యేక కృతజ్ఞతలు: ఫడ్నవిస్**

ఏక్‌నాథ్ షిండేకు ఫడ్నవిస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, మంగళవారంనాడు ఆయనను తాను కలిసానని, మంత్రివర్గంలో కొనసాగాలని తాను కోరానని చెప్పారు. "నా కోరికను ఆయన కాదనరని నమ్మకంగా ఉన్నాను. ముఖ్యమంత్రి పదవి అనేది కేవలం మా మధ్య ఒక సాంకేతిక ఒప్పందమే. కలిసికట్టుగానే మేము నిర్ణయాలు తీసుకుంటాం. ఆ విధంగానే ముందుకు వెళ్తాం" అని తెలిపారు.

**సీఎంగా మేమే సిఫారసు చేశాం: షిండే**

ఏక్‌నాథ్ షిండే మాట్లాడుతూ, రెండున్నరేళ్ల క్రితం ముఖ్యమంత్రిగా తన పేరును ఫడ్నవిస్ సిఫారసు చేశారని, ఈసారి ముఖ్యమంత్రి పదవికి ఆయన పేరును తాము సిఫారసు చేశామని తెలిపారు.



**బీజేపీ కీలక సమావేశంతో ఉత్కంఠకు తెర**

ముఖ్యమంత్రి పదవికి ఫడ్నవిస్, షిండే మధ్య పోటీకి బుధవారంనాడు జరిగిన బీజేపీ లెజిస్లేచర్ పార్టీ సమావేశంతో తెరపడింది. పార్టీ కేంద్ర పరిశీలకులు సమక్షంలో మహారాష్ట్ర బీజేపీ లెజిస్లేచర్ పార్టీ నేతగా ఫడ్నవిస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన సీఎం పదవిని చేపట్టేందుకు మార్గం సుగమమైంది. రెండు వారాల ఉత్కంఠకు సైతం తెరపడింది. అనంతరం కొద్ది సేపటికే షిండే, అజిత్ పవార్‌తో కలిసి ఫడ్నవిస్ రాజ్‌భవన్‌కు చేరి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా గవర్నర్ రాధాకృష్ణన్‌కు విజ్ఞాపన పత్రం అందజేశారు.

**'మహా' సర్కార్ కొలువుతీరేందుకు ముహూర్తం ఫిక్స్**

మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు బీజేపీ సారథ్యంలోని 'మహాయుతి' కూటమిని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆహ్వానించారు. ప్రభుత్వం ఏర్పాటుకు తమను ఆహ్వానించాల్సిందిగా దేవేంద్ర ఫడ్నవిస్ తమ కూటమి భాగస్వామ్య పార్టీ నేతలైన ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌తో కలిసి గవర్నర్‌ను కోరిన కొద్దిసేపటికే ఆయన గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. డిసెంబర్ 5వ తేదీ గురువారం సాయంత్రం 5.30 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుందని గవర్నర్‌తో సమావేశానంతరం ఫడ్నవిస్ మీడియా సంయుక్త సమావేశంలో తెలిపారు. ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌తో కూడా పాల్గొన్నారు. "గవర్నర్‌ను మేము కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మద్దతు లేఖలను అందజేశాం. మహాయుతి కూటమి ముఖ్యమంత్రిగా నేను ప్రమాణస్వీకార చేసేందుకు మా భాగస్వామ్య పార్టీలైన శివసేన, ఎన్‌సీపీ మద్దతు లేఖలు ఇచ్చాయి. గవర్నర్ మా విజ్ఞప్తులను ఆలకించి గురువారం మధ్యాహ్నం 5.30 గంటలకు ప్రమాణస్వీకారానికి మమ్మల్ని ఆహ్వానించారు" అని ఫడ్నవిస్ తెలిపారు. సీఎం పోస్టుకు తన పేరును సిఫారసు చేస్తూ ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌లు గవర్నర్‌కు లేఖలు అందజేసినట్టు కూడా ఫడ్నవిస్ తెలిపారు. తమతో ఉన్న ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు సైతం మద్దతు లేఖలు ఇచ్చినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పదవులు కేవలం సాంకేతక పరమైన పదవులేనని, మహారాష్ట్ర కోసం తామంతా కలిసికట్టుగా పనిచేస్తామని చెప్పారు. తదుపరి సమావేశంలో ఇతర మంత్రులెవరనేది నిర్ణయిస్తామని తెలిపారు.

## ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సును మార్చే ప్రతిపాదన లేదు



సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సులో మార్పులు జరగబోతున్నాయని ఊహాగానాలు వెలువడుతున్న వేళ.. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సుపై కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సును మార్చే ప్రతిపాదన ఏదీ తమవద్ద లేదని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. లోక్‌సభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో మంత్రి ఈ విషయాన్ని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 ఏండ్లుగా ఉన్నది. యువతకు ఉపాధి కల్పించే విధానాలు, కార్యక్రమాలను రూపొందించడంలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటికప్పుడ భర్తీ చేయాలని సంబంధిత శాఖలు, విభాగాలను ఆదేశిస్తున్నట్లు చెప్పారు. రోజ్‌గార్ మేళాల ద్వారా అన్ని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, స్వయంప్రతిపత్తి సంస్థలు, విద్య, ఆరోగ్య రంగాల్లోని సంస్థల్లో మిషన్ మోడ్‌లో ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రతి ప్రయాణీకుడి టిక్కెట్‌పై 46 శాతం సబ్సిడీ..



దేశంలోని ప్రతి రైల్వే ప్రయాణీకుడికి ప్రయాణ టిక్కెట్‌పై 46 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం తెలిపారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, రైల్వే మంత్రిత్వ శాఖ ప్రయాణీకుల కోసం సబ్సిడీపై ప్రతి సంవత్సరం 56,993 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని వెల్లడించారు. వృద్ధులు, గుర్తింపు పొందిన జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన సబ్సిడీని పునరుద్ధరించే అవకాశం గురించి అడిగినప్పుడు వైష్ణవ్ ఈ మేరకు స్పందించారు. ప్రయాణికులకు సబ్సిడీపై రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతి ఏటా రూ.56,993 కోట్లు వెచ్చిస్తోందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

**ప్రతి 100 రూపాయలకు**

ఈ క్రమంలో ప్రతి రూ.100 ప్రయాణ సేవకు రూ. 54 మాత్రమే వసూలు చేస్తున్నట్లు చెప్పారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వం దేశంలోని చిన్న, మధ్యతరహా రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చేస్తున్నట్లు వైష్ణవ్ వెల్లడించారు. మహారాష్ట్రలోని షోలాపూర్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపీ ప్రణితి షిండే లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆటగాళ్ల రైలు ప్రయాణంలో సబ్సిడీపై ఒక ప్రశ్న అడిగారు. క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనేందుకు దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుందని ప్రణితి షిండే తన ప్రశ్నలో పేర్కొన్నారు. ప్రణితి షిండ్ అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రి సమాధానమిచ్చారు.

**చిన్న, మధ్య తరహా రైల్వే స్టేషన్ల అభివృద్ధి**

ప్రభుత్వం రూ. 56,993 కోట్ల సబ్సిడీని ఇచ్చే రైల్వే ప్రయాణీకులలో క్రీడాకారులు కూడా ఉన్నారని వెల్లడించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వంలో దేశం మొత్తం రోడ్ల ద్వారా అనుసంధానించబడినట్లుగా తెలిపారు. దేశంలోని చిన్న, మధ్యతరహా రైల్వే స్టేషన్‌లను కూడా అభివృద్ధి చేశామని అశ్విని వైష్ణవ్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇది తెలిసిన నెటిజన్లు తాము రైళ్లలో ప్రయాణం కోసం చెల్లిస్తున్న మొత్తం సబ్సిడీ ద్వారా వస్తుందా అని పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. మరికొంత మంది మాత్రం ప్రత్యేక తరగతులకు చెందిన వారికి మాత్రమే సబ్సిడీ ఇస్తున్నారని అంటున్నారు.

## గూండా యాక్ట్ కఠినంగా ఉంది..



గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కఠినంగా ఉందని సుప్రీంకోర్టు బుధవారం పేర్కొంది. పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. 2023 మేలో గూండా చట్టం కింద పెండింగ్‌లో ఉన్న విచారణలను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. దాంతో పిటిషన్ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. విచారణకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. ఈ పిటిషన్ గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు యూపీ ప్రభుత్వ స్పందన కోరింది. దీంతో గ్యాంగ్‌స్టర్ చట్టం కింద పిటిషనర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా సుప్రీంకోర్టు స్టే విధించింది. విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫున న్యాయవాదులు గౌరవ్ అగర్వాల్, తన్వి దూబే వాదనలు వినిపించారు. యూపీ గ్యాంగ్‌స్టర్ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఎఫ్ఐఆర్ నిరాధారమని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ ఆరోపించారు. పిటిషనర్‌పై గ్యాంగ్‌స్టర్ల చట్టాన్ని వర్తింపజేయడం పక్షపాతంతో కూడుకున్నదని, ఇది పోలీసు, న్యాయ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ పేర్కొన్నారు. బుధవారం పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. తొలుత 1986 చట్టంలోని సెక్షన్ల కింద అక్రమ మైనింగ్ కేసు నమోదు చేశారని.. ఒకే అభియోగంపై రెండుసార్లు కేసు నమోదైందన్నారు. గూండా చట్టాన్ని విమర్శించిన ధర్మాసనం దాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ చట్టంలోని కొన్ని నిబంధనల రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌ను కూడా కోర్టు విచారిస్తుందని ధర్మాసనం తెలిపింది. అంతకుముందు హైకోర్టులో పిటిషనర్ తరఫు న్యాయవాది గ్యాంగ్‌స్టర్ చట్టం కింద నమోదైన కేసులో తనను ఇరికించారని వాదనలు వినిపించారు. పిటిషనర్ పేరు లేని మరో కేసు ఆధారంగానే గ్యాంగ్‌స్టర్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు.

# కేరళ, కర్ణాటకలు అతలాకుతలం

**చెన్నై :** మూడు రోజులపాటు తమిళనాడు, పుదుచ్చేరిని వణికించిన ఫెంగల్ తుఫాన్.. ఇప్పుడు కేరళ, కర్ణాటకపై ప్రభావం చూపుతోంది. దీని ప్రభావంతో రెండు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఫెంగల్ తుఫాను ప్రభావం ఇంకా కొనసాగుతోంది. ఇప్పటికే తమిళనాడు, పుదుచ్చేరిలో తుఫాన్ ప్రబావంతో మూడు రోజులు అతిభారీ వర్షాలు కురిశాయి. దీంతో రెండు రాష్ట్రాలు చిగురుటాకులా వణికాయి. ప్రాణ నష్టం జరుగకపోయినా తీవ్ర ఆస్తినష్టం జరిగింది. తాజాగా పశ్చిమ?మధ్య వైపు కదిలిన ఫెంగల్ తుఫాన్.. ఇప్పుడు కేరళ, కర్ణాటకపై ప్రభావం చూపుతోంది. తెలంగాణలోనూ వర్షాలు కురుస్తున్నాయి. తుఫాన్ బలహీనపడుతుందని ఐఎండీ తెలిపినా, వర్షాలు మాత్రం ఆగడం లేదు. తాజాగా కేరళకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. కేరళలోని మలప్పురం, కోజికోడ్, వాయనాడ్, కన్నూర్‌లో గడిచిన 24 గంటల్లో 20 సెం.మీల కన్నా ఎక్కువ వర్షపాతం నమోదైంది. మొదట కొట్టాయం, పతనంతిట్టలను ఆరెంజ్ అలర్ట్‌లో ఉంచింది, అయితే వాతావరణ పరిస్థితులు మరింత దిగజారడంతో ఇది ఎరుపు రంగుకు అప్‌గ్రేడ్ చేయబడింది. వాతావరణ హెచ్చరికల దృష్ట్యా, పతనంతిట్ట, కొట్టాయం మరియు వాయనాడ్‌లోని జిల్లా యంత్రాంగం డిసెంబర్ 2, సోమవారం అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. ఇందులో పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీలు కూడా ఉన్నాయి. కేరళ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ నివాసితులు, ముఖ్యంగా కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాల్లోని వారు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నదీ తీరాలు, డ్యామ్‌ల సమీపంలో నివసించే ప్రజలు ముందుజాగ్రత్తగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడం, మేఘాల కారణంగా చీకటి నేపథ్యంలో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. నవంబర్ 30న తమిళనాడు, పుచదుచ్చేరి తీరాలను తాకిన ఫెంగల్ తుఫాను డిసెంబర్ వరకు ఈ ప్రాంతాన్ని ప్రభావితం చేసింది. డిసెంబర్ 1 సాయంత్రం నాటికి వ్యవస్థ బలహీనపడి అల్పపీడనంగా మారిందని

# వచ్చేసిన నాగాస్త్ర

**బెంగళూరు :** భారత సైన్యానికి అత్యాధునిక డ్రోన్లు అందుబాటులోకి వచ్చాయి. ఆత్మాహుతి డ్రోన్లుగా పిలిచే నాగాస్త్ర 1 తో ఇప్పుడు భారత సైనికులకు మరికొంత ఆయుధ బలం వచ్చి చేరినట్టయింది. రాత్రి వేళ కూడా టార్గెట్‌ని చేధించడం వీటి స్పెషాలిటీ. స్వదేశీ పరిజ్ఞానంతో నాగపూర్‌కు చెందిన సోలార్ ఇండస్ట్రీస్ వీటిని తయారు చేసి, భారత సైన్యానికి అందించింది. జీపీఎస్ ఆధారంగా కూడా నాగాస్త్ర 1 డ్రోన్లు పనిచేస్తాయి. చైనా సరిహద్దుకు సమీపంలోని లడఖ్‌లోని నుబ్రా వ్యాలీలో ఈ నాగాస్త్రం పరీక్షలు జరిగాయి. అంటే భవిష్యత్తులో సర్జికల్ స్ట్రైక్స్ కోసం యుద్ధ విమానాల అవసరం లేదన్నమాట. ఈ డ్రోన్ల ద్వారా శత్రువుల స్థావరాల్లోకి రహస్యంగా ప్రవేశించి దాడులు చేయవచ్చు. నాగాస్త్ర 1 డ్రోన్లు శత్రువుల భూభాగంలోకి వెళ్లి విధ్వంసం కలిగిస్తాయి. అత్యవసర సేకరణ అధికారాల కింద సోలార్ ఇండస్ట్రీస్ ఎకనామిక్స్ ఎక్స్‌ప్లోజివ్స్ లిమిటెడ్‌కి గతంలోనే వీటి తయారీకి ఆర్డర్ ఇచ్చింది భారత సైన్యం. ఈ డ్రోన్లను సైనిక భాషలో మందుగుండు సామగ్రి అంటారు. వీటిని భూమి నుంచి సులభంగా ప్రయోగించవచ్చు. 1.5 కిలోల పేలుడు వార్ హెడ్‌లను మోసుకెళ్లడంలోనూ ఎలాంటి ఇబ్బంది ఉండదు. టెర్రరిస్ట్ లాంచ్ ప్యాడ్లు, శత్రువుల శిక్షణా శిబిరాలను ఈ డ్రోన్లతో దాడులు జరపవచ్చు. ఈ డ్రోన్ల బరువు తొమ్మిది కిలోలు ఉంటుంది. ఇది ఒకేసారి 60 నిమిషాల పాటు ఎగరగలదు. కార్యాచరణ పరిధి రెండు భాగాలుగా విభజించబడింది. వీడియో లింక్ పరిధి 15 కిలోమీటర్లు. 4500 మీటర్ల ఎత్తులో ఎగిరే ఈ డ్రోన్ శత్రు ట్యాంకులు, బంకర్లు, సాయుధ వాహనాలు, ఆయుధ డిపోలు లేదా సైనిక బృందాలపై నేరుగా దాడి చేయగలదు. రక్షణ రంగంలో మేక్ ఇన్ ఇండియా కింద సైన్యం 480 నాగాస్త్ర 1 డ్రోన్‌లను ఆర్డర్ చేసింది. ఈ డీల్ విలువ 300 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. మొదటిసారిగా ఇలాంటి డ్రోన్లను నాగపూర్‌కు చెందిన ఇఇఒ కంపెనీ విదేశాల నుంచి కొనుగోలు చేసింది. వాటిని సైన్యానికి కావాల్సిన విధంగా రూపొందించింది. నాగాస్త్ర 1 డ్రోన్లతో భారత సైన్యం చేతికి మరో అత్యాధునిక అస్త్రం వచ్చి చేరినట్టయింది.

## ప్రోబా3లో సాంకేతిక లోపం..



**శ్రీహరికోట:** పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా పడింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఇవాళ నింగికి ఎగరాల్సిన ప్రోబా3 స్పేస్‌క్రాఫ్ట్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగాన్ని రేపటికి వాయిదా వేస్తున్నట్లు ఇస్రో ప్రకటించింది. గురువారం సాయంత్రం 4.12 నిమిషాలకు ప్రయోగం ఉంటుందని ఇస్రో చెప్పింది. కృత్రిమ సూర్య గ్రహణాన్ని సృష్టించడం ద్వారా భానుడి గుట్టు విప్పేందుకు ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన ప్రోబా-3 మిషన్ శాటిలైట్లను ఇస్రో నింగిలోకి పంపుతున్నది. నిజానికి ఇవాళ సాయంత్రం 4.06 గంటలకు పీఎస్ఎల్వీ-సీ59 రాకెట్ ద్వారా ఈ ప్రయోగాన్ని నిర్వహించాల్సి ఉంది. కానీ సాంకేతిక లోపంతో ప్రయోగాన్ని వాయిదా వేశారు. ప్రోబా-3 మిషన్‌లో రెండు ఉపగ్రహాలు (కరోనాగ్రాఫ్ స్పేస్‌క్రాఫ్ట్, ఆక్యుల్టర్ స్పేస్‌క్రాఫ్ట్) ఉన్నాయి. మొత్తం దాదాపు 550 కిలోల బరువు ఉండే ఈ ఉపగ్రహాలను అతి దీర్ఘవృత్తాకార కక్ష్యలో ప్రవేశపెడతారు. కృత్రిమ గ్రహణాన్ని సృష్టించడం ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాను అధ్యయనం చేయడమే ప్రోబా-3 లక్ష్యం. ఆ రెండు ఉపగ్రహాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ క్రమపద్ధతిలో భూకక్ష్యలో విహరించనున్నాయి.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.